
19వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
గురువారం 20 నవంబరు 2025
పేజీలు 8




ఆర్థిక కష్టాల్లోనూ రైతు పథకాలు పక్కాగా అమలు

ఎన్నికల హామీలను అమలు చేస్తూ చంద్రబాబు సుపరిపాలన

'అన్నదాత సుఖీభవ' రెండో విడత నిధులు విడుదల

జిల్లాలో 2.68 లక్షల రైతులకు రూ.180.36 కోట్లు జమ

మద్రిపూడిలో రైతులకు చెక్కును అందజేసిన మంత్రి స్వామి, మారిటైం ఛైర్మన్ దామచర్ల సత్య, కలెక్టర్ రాజాబాబు

# రైతుల సంక్షేమమే కూటమి లక్ష్యం

మద్రిపూడి, మేజర్‌న్యూస్ : రైతుల ఆదాయం రెట్టింపు, వారి సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ పథకం రెండో విడతలో భాగంగా బుధవారం

మిగతా 6లో






అన్నదాత సుఖీభవ-పిఎం కిషన్ ద్వారా లబ్ధి

ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచాలన్నదే ప్రభుత్వ ఆశయం

చెక్కుల పంపిణీలో జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే వేగేశన, కలెక్టర్ వినోద్‌కుమార్




# ప్రతి రైతుకు రూ.20 వేలు సాయం

సూర్యప్రతినిధి, బాపట్ల

రైతుల ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ముఖ్య ఉద్దేశమని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. బుధవారం మధ్యాహ్నం బాపట్ల మండలం ఈస్ట్ బాపట్ల రైతు సేవ కేంద్రంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం కింద రైతులకు రెండో విడత ఆర్థిక సహాయం పంపిణీలో స్థానిక ఎమ్మెల్యే నరేంద్రవర్మతో కలసి మంత్రి కొలుసు పార్థసారధి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రైతుల తలసరి ఆదాయం పెంచాలన్నది కూటమి ప్రభుత్వం లక్ష్యం అన్నారు. సాగు చేసిన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా ఇప్పటికే రెండు విడతల్లో

మిగతా 6లో


8 లో...

## కూటమితో రైతన్నకు ఆర్థిక భరోసా

ఆయిల్ ఫామ్ సాగు దిశగా రైతులు కదలాలి

మోసపోయిన రైతుకు.. కూటమితో నిజమైన భరోసా

అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి


8 లో...

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

నియోజకవర్గంలో రూ.28.42 కోట్ల నిధులు విడుదల

రెండో విడత అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ చెక్కులు పంపిణీ

ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

# ఎవరెవరికి వాటాలు ఎంతెంత?!

- మెప్మాలో జరిగిన అవినీతిలో అధికారుల పాత్రపై అనుమానాలు
- ఎవరి దారి వారిది అన్నట్లు వ్యవహారాలు
- ఒంగోలులో కార్పొరేషన్‌తో సంబంధం లేకుండా కార్యక్రమాలు
- ఆశాఖలో అవినీతిపై పర్యవేక్షణ నామమాత్రం
- ఆర్‌పిలు, సిఓలు, సిఎంఎంలు ఆడిందే ఆటగా అక్రమాలు
- బ్యాంకర్లను ఆర్‌పిలు ఎలా బురిడి కొట్టించారనేది అనుమానాలు
- మెప్మాలో తవ్వేకొద్దీ బయటకొస్తున్న అవినీతి, అక్రమాలు

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఏళ్లుగా శాఖలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతున్నా ఆనాటి ఉన్నతాధికారులు ఈ విషయాలు పట్టించుకోలేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తం అవినీతిలో అధికారులకూ వాటాలున్నాయా... అనే కోణంలోనూ విచారణ చేయాలని పలువురు కోరుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మెప్మాలో సమన్వయలోపం, సిబ్బంది ఎవరిదారి వారిదన్నట్లు వ్యవహరించడం, అవినీతి సొమ్మును వాటాలు వేసి పంచుకోవడం పరిపాటిగా మారిందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ క్రమంలోనే ఒంగోలు నగరం కేంద్రంగా మెప్మాలో కోట్లాది రూపాయాలు అవినీతి జరిగిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ అవినీతిలో ఎవరెవరి వాటా ఎంతెంత.. అనే చర్చ జరుగుతోంది.




**కార్పొరేషన్‌తో సంబంధం లేకుండా..**

వివిధ మున్సిపాలిటీ కేంద్రాలలో పనిచేసే మెప్మా ఉద్యోగులు, సిబ్బంది ప్రతిచోటా మున్సిపాలిటీల కమిషనర్ల కంట్రోల్‌లో పని చేయాలి. జిల్లా స్థాయిలో మెప్మా కార్యక్రమాలను ప్రాజెక్టు డైరెక్టర్ పర్యవేక్షిస్తారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో సిబ్బంది, ఉద్యోగులు కమిషనర్ల కంట్రోల్ లో పనిచేస్తే ఒంగోలులో మాత్రం ఇక్కడ ఉద్యోగులు, సిబ్బంది నేరుగా మెప్మా ఉన్నతాధికారుల కంట్రోల్‌లోకి వెళ్లారు. కార్పొరేషన్ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాలకు అందుబాటులో ఉండాల్సిన కమ్యూనిటీ ఆర్గనైజర్లు, సిటిమిషన్ మేనేజర్‌లు వారి మకాం ప్రాజెక్టు డైరెక్టర్

మిగతా 6లో




ఒకటి, రెండు కాదు స్వయం సహాయక సంఘాల పేరు మీద వందలాది నకిలీ గ్రూపులు సృష్టించారు. వందలు, వేలు కాదు కోట్లాది రూపాయాలు బ్యాంకుల నుంచి రుణాలు కాజేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో తవ్వేకొద్దీ అక్రమాలు బయటకు వస్తున్నాయి. తమకు తెలియకుండా తమ పేర్లమీద బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నారని పలు స్వయం సహాయక సంఘాల నుంచి మెప్మా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఆశాఖలో గత కొద్ది రోజులుగా ప్రాజెక్టు డైరెక్టర్ ఆధ్వర్యంలో అంతర్గత విచారణ జరుగుతోంది. ఈ విచారణలో అనేక అవినీతి, అక్రమ వ్యవహారాలు బయటపడుతున్నట్లు తెలిసింది. దీంతో కొంత మంది సిబ్బందిపై పోలీసు కేసులు పెట్టేందుకు మెప్మా ఉన్నతాధికారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# శరవేగంగా వైద్యశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల



ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలల్లో అభివృద్ధి పనులు శరవేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. వైద్య విధాన పరిషత్ ఆధీనంలోని ప్రాంతీయ వైద్యశాలల్లో అభివృద్ధి పనులపై బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ చెప్పారు. మెరుగైన వసతులు, సదుపాయాల కొరకు రూ.23.75 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులపై ఆయన సమీక్షించారు. స్కానింగ్ సెంటర్లు, క్రిటికల్ కేర్ యూనిట్లు ఏర్పాటు పనులలో ప్రతివారం పురోగతి కనిపించాలన్నారు. 16వ ఆర్థిక సంఘం నిధులు జిల్లాకు రావడంతో ప్రధానంగా చీరాల, బాపట్ల ప్రాంతీయ వైద్యశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలకు అన్ని సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఏపీఎంఐడిసి ఇంజినీరింగ్ అధికారులు ప్రతివారం కలెక్టరేట్ కు నివేదిక పంపాలన్నారు. క్రిటికల్ కేర్ యూనిట్ ను 2026 మే నెల నాటికి పూర్తి చేయాలన్నారు. ఆర్టిజం సెంటర్, భవిత సెంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ప్రత్యేక అవసరత ఉన్న చిన్నారుల భవిష్యత్తు కొరకు ఆర్టిజం కేంద్రాలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. చీరాల ఈపురుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయడానికి అధికారిక అనుమతులు వచ్చాయన్నారు. బాపట్ల పురపాలక సంఘం ఉన్నత పాఠశాలలో రూ. 27.5 లక్షలతో ఆర్టిజం కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఇదే ప్రాంతంలో భవిత కేంద్ర ఏర్పాటుకు అనుకూలమైన భవనం, పరిస్థితులు ఉన్నాయని వివరించారు. అధికారులు వేగంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో వైద్య విధాన్ పరిషత్ జిల్లా కోఆర్డినేటర్ డా. పద్మావతి, ఏపీ ఎమ్ ఐ డి సి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జ్ఞానాన్ని పంచే కేంద్రాలు గ్రంథాలయాలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: జ్ఞానాన్ని పంచే కేంద్రాలు గ్రంథాలయాలు అని గ్రంథాలయ అధికారి ఎస్.విజయలక్ష్మి అన్నారు.58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం నిజాంపట్నం శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు రన్నింగ్, స్కిప్పింగ్, కోకో ఆటల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, పోటీభావన పెంపొందించేందుకు క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.వారోత్సవాల ద్వారా విద్య, క్రీడా రంగాల్లో విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి వస్తుందని చెప్పారు.పుస్తకాల పఠనంతో విద్యార్థుల్లో ఆలోచనా శక్తి, వ్యక్తిత్వ వికాసం మెరుగుపడుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ మెంబర్స్ తాజుద్దీన్, కొల్లిపర శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## పాడి రైతులకు పశువుల దాణా పంపిణీ

పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండల పరిధిలోని చందోలు గ్రామం లో పాడి రైతులకు బుధవారం టీడీపీ మండల కన్వీనర్ మహమ్మద్ అఫ్జల్ పశువుల దాణ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డి సి సి ఉపాధ్యక్షులు ఇస్మాయిల్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎండి రజాక్,అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ శివకుమారి, జెవిఒ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్ వాడకం ఆరోగ్యానికి హానికరం: సిఐ

బాపట్ల, మేజర్‌న్యూస్ : పట్టణ సిఐ. రాంబాబు మరియు బాపట్ల శక్తి సబ్ డివిజన్ టీం, శక్తి యాప్ అవగాహన కార్యక్రమం నుబుధవారం బాపట్ల పట్టణం శ్రీ సరస్వతి గర్ల్స్ హై స్కూల్ నందు నిర్వహించినారు. ఈ సందర్భంగా బాపట్ల పట్టణ సిఐ రాంబాబు విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్మెంట్ మరియు క్రమశిక్షణ సమాజం పట్ల ఏ విధంగా అప్రమత్తంగా మెలగాలి అనే అంశాల పట్ల, విద్యార్థులకు భవిష్యత్తు పట్ల మోటివేషన్ ఇచ్చి, సమాజ శ్రేయస్సు కు విద్యార్థి దశలో ఏ విధంగా మెలగాలి విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరాలంటే ఏ విధమైన విద్య నభ్యసించాలి, అభివృద్ధి చెందాలి, అనే అంశాలు మరియు డ్రగ్స్ వాడటం ఏ విధంగా ఆరోగ్యానికి,సమాజానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి, మొదలగు అంశాల పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని కలవకూరు మరియు ధర్మవరం రైతు సేవా కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కొర్రపాటి వెంకట కృష్ణ మాట్లాడుతూ మణికేశ్వరం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమం లో మణికేశ్వరం సొసైటీ అధ్యక్షుడు నర్రా బ్రహ్మానందం, కటారి నాగేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు సీత, నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ నేత అనగాని శివప్రసాద్ ల చొరవతో రైతులకు మెరుగైన సేవలు అందించడమే తమ ప్రధాన కర్తవ్యంగా భావించి కృషి చేస్తున్నట్లు కూచినపూడి పీఏసీఎస్ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వరరావు (డీవీఆర్) అన్నారు.కూచినపూడి పీఏసీఎస్ 72వ వారోత్సవాలు బుధవారం సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా అధ్యక్షుడు డీవీఆర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో సంఘ అభివృద్ధి, రైతులకు అందిస్తున్న సేవలు, రుణాల పంపిణీ, ధాన్యం కొనుగోళ్ల పారదర్శకత వంటి అంశాలపై సభ్యులు చర్చించారు.ఈ సందర్భంగా డీవీఆర్ మాట్లాడుతూ రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని స్వల్ప, దీర్ఘకాలిక రుణాల మంజూరు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా కొనసాగిస్తున్నాం, ధాన్యం కొనుగోళ్లు ఎటువంటి అవకతవకలకు తావులేకుండా నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్నాం, ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరగకుండా చూసుకుంటాం అని చెప్పారు.ఈ కార్యక్రమం లో పులగం వెంకటేశ్వరరావు, మత్తి శ్రీనివా సరావు, కొలసాని బసవయ్య, గోడపల్లి ప్రభు దాస్, చిల్లా శ్రీనివా సరావు తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ టూల్ శిక్షణ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈ నెల 18వ తేదీ నుంచి 19వ తేదీ వరకు రెండు రోజులు స్థానిక ఎంఆర్సి కార్యాలయంలో శిక్షకులకు టీచర్ టూల్ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్టు మండల విద్యాశాఖ అధికారి బత్తుల నాగేంద్ర వదన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శిక్షకులతో మాట్లాడుతూ నూతన డిజిటల్ టీచింగ్ టూల్స్ వినియోగంపై అవగాహన తరగతిగది బోధనలో టెక్నాలజీని సమర్థవంతంగా ఉపయోగించే పద్ధతులు విద్యార్థుల అభ్యాసాన్ని మరింత ఆసక్తికరంగా మార్చే డిజిటల్ యాప్స్ ప్రదర్శన ఆన్లైన్ అసెస్మెంట్ లెసన్ ప్లానింగ్ కంటెంట్ కంటెంట్ బైట్ క్రియేషన్ పై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుత కాలంలో డిజిటల్ టూల్స్ శిక్షకుల బోధనకు మరింత సమద్ది తంగా తరగతి గదిలో ఉపాధ్యాయుని విద్యా ర్థులు ప్రస్తుతం పరిస్థితులను అనుకూలంగా విద్యార్థుల ఆలోచనలను మార్చగలరని ప్రతి ఉపాధి టెక్నాలజీలతో తెలుసుకోవడం అర్థవంతముగా తయారు చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారి ఎన్.స్రవంతి, మస్తాన్ శిక్షకులకు బోధించారు.

## ఆరో రోజుకు గ్రంథాలయ వారోత్సవాలు



అద్దంకి, మేజర్‌న్యూస్: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా అద్దంకి గ్రంథాల శాఖలో ఆరవ రోజు మహిళా దినోత్సవం కార్యక్రమాలు జరిగాయి. అన్ని రంగాల నుండి వచ్చిన మహిళలు గ్రంథాలయం పట్ల వారికున్న అభిరుచి, గ్రంథాలయాలు అభివృద్ధి చెందాల్సిన ఆవశ్యకత గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమమునకు రచయిత్రి, విశ్రాంత భారతీయ స్టేట్ బ్యాంకు ఉద్యోగిని పాలపర్తి జ్యోతిష్మతి అధ్యక్షత వహించారు. నేడు భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మహిళలు మాట్లాడారు. అద్దంకి పట్టణంలో ఇప్పటివరకు గ్రంథాలయ భవనం లేకపోవడం మన దురదృష్టమని త్వరలోనే మనరాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో నూతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించుకుంటామని, ఏ రంగంలో రాణించాలన్న చదువే ఆయుధమని అన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి గ్రంథాలయ శాఖ అధికారిని వసుంధర దేవి, మున్సిపల్ కౌన్సిలర్ మాగులూరి తిరుపతమ్మ, ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు వెంకటరత్నం, మాజీ కౌన్సిలర్ కాకాని అమృతలక్ష్మి, కొల్లా భువనేశ్వరి, గ్రంధి నాగరాజు కుమారి, వరలక్ష్మి, కాకుమాను అంజలీదేవి, సిహెచ్ అంజలీదేవి, నక్కు కర్జియా రాణి, చిలుకూరి విజ్ఞాన్ గ్రేసి, బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి సాయం

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: షార్ట్ సర్క్యూట్ తో పూరి గుడిసె దగ్ధమైన సంఘటన చందోలు గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. మండలంలోని చందోలు గ్రామ నివాసి అలీ బేగ్ పూరి గుడిసె ఆదివారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైంది. సోమవారం ఉదయం సమాచారం అందుకున్న స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు బాధితులను ఆదుకోవాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పిలుపు మేరకు చందోలు గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకుడు సీనియర్ సయ్యద్ నిజాం సంఘటన స్థలానికి చేరుకొని పూర్తిగా దగ్ధమైన గుడిసెను పరిశీలించి అగ్ని ప్రమాద బాధితులకు 20,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ బాజీ, సలీం, అమీరా, అన్వర్ బేగ్, ఆరిఫ్ , గౌస్ బేగ్, జాకీర్, తాజు,షేక్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్రవాహనాలు ఢీ



చీరాల, మేజర్‌న్యూస్: రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో నలుగురు విద్యార్థులకు తీవ్రగాయాలైన సంఘటన చీరాల జాతీయరహదారి పై బుధవారం చోటుచేసుకుంది. ఆర్డీవో ఆఫీస్ సమీపంలో రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న బైక్ ను మరొక బైక్ ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో నలుగురు విద్యార్థులకు తీవ్రగాయలు అయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు.వేటపాలెం నుండి చీరాలకు విద్యార్థులు బైక్ పై వెళ్ళుతుండగా మరొక బైక్ పై వాడరేవు కు వేళ్ళుతూ రోడ్డు పక్కన ఆగి ఉన్న మరొక విద్యార్థుల బైక్ ను ఢీ కొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.



## పి4 కమిటీ సభ్యులుగా విన్నకోట

బాపట్ల మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి 4 కమిటీ సభ్యులు గా బాపట్ల జనసేన పార్టీ నాయకుడు విన్నకోట సురేష్ నియమితులైన సందర్భంగా బుధవారం ఆయనను ఘనంగా సన్మానిస్తున్న టిడిపి కర్లపాలెం మండల అధ్యక్షుడు వై భూపతిరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ, ఉపాధ్యక్షుడు సురేంద్ర , నల్లమోతువారిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు గరిగంటి శ్రీనివాసరావు తదితరులు.

# పిడికిటివానిపల్లి సచివాలయంలో తనిఖీ

## పెండింగ్ పనులపై అధికారులకు ఎంపిడిఓ సూచనలు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని పిడికిటివానిపల్లి సచివాలయంలో మంగళవారం జరిగిన తనిఖీలో ఎంపీడీవో సంజీవరావు పలు విభాగాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది హాజరును పరిశీలించి అందరూ సమయానికి హాజరు కావాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సచివాలయం పరిధిలో పెండింగ్‌లో ఉన్న సిటిజన్ ఈకెవైసి, బయోమెట్రిక్, కౌశల్య సర్వే, హౌస్ టాక్స్ కలెక్షన్, స్వామిత్వా పనులను ఆరా తీసి వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంటి పన్ను సహా అన్ని పన్నులను సకాలంలో వసూలు చేయాలని, గ్రామంలోని ప్రతి గృహంపై కొలతలు నిర్వహించి సరైన హద్దులు నిర్ణయించుకొని గృహ యజమానులకు స్వామిత్వ కార్డులు అందించేందుకు అవసరమైన రికార్డులు త్వరితగతిన సిద్ధం చేయాలన్నారు. శానిటేషన్ కార్యక్రమాలను ఉదయం 8గంటలలోపు పూర్తి చేయాలని, గ్రామంలోని మంచినీటి వనరుల వద్ద ప్రతిరోజూ క్లోరినేషన్ చేయాలని సూచించారు. ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలు నిరంతరం అందే విధంగా సచివాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ కార్యాలయంలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.తనిఖీ సందర్భంగా గ్రామ అభివృద్ధి, ప్రజాసేవ అందుబాటులో ఉండే విధానాలపై సిబ్బందికి పలు సూచనలు ఇస్తూ స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు.



## ప్రభుత్వ వైద్యశాలకు కుర్చీల బహూకరణ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీలోని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు సూర్య విద్యా నికేతన్ పాఠశాల కరస్పాండెంట్ దప్పిలి గురు బ్రహ్మానందరెడ్డి వారి తండ్రి కీ.శే దప్పిలి ఈశ్వర్ రెడ్డి జ్ఞాపకార్థం వైద్యశాలకు కుర్చీలను బహూకరించారు. ఈ సందర్భంగా గిద్దలూరు ప్రాంతీయ వైద్యశాల సూపరెండెంట్ షేక్ ఆదాం మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవ అనే నానుడిని బ్రహ్మానందరెడ్డి విద్యార్ధులకు బోధిస్తూ, స్వయంగా ఆచరిస్తూ, విద్యార్థులలో సేవ భావాన్ని పెంపొందిస్తున్నారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల డైరెక్టర్ దప్పిలి పద్మావతి, సీనియర్ వైద్యులు కడప రమణా రెడ్డి, మహిళా వైద్యురాలు సింధు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బిక్షవసతి దాతలు అభినందనీయులు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురంలోని పామూరు వెళ్లే రహదారి నందుగల అయ్యప్పస్వామి పీఠంనందు అయ్యప్ప, శివ, ఆంజనేయ, భవానీ, గోవింద మాలలు ధరించిన మాలధారణ స్వాములకు మండలంలోని అరివేముల వాస్తవ్యులు మారంరెడ్డి శ్రీనివాసరెడ్డి తిరుపతమ్మ దంపతులు కుమారుడు సతీష్ రెడ్డి బిక్షవసతి కల్పించారు. ఈసందర్భంగా బిక్షదాతలను అయ్యప్పస్వామి పీఠం శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వదించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

# రైతుల పండుగలా పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ





యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని గురిజేపల్లి గ్రామంలో పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం కార్యక్రమం గురువారం పంటపొలాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యర్రగొండపాలెం టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రైతుల సంక్షేమానికి చేస్తున్న కృషిని తెలిపారు. నియోజకవర్గంలోని 39,247 మంది రైతుల ఖాతాల్లో మొత్తం 26 కోట్ల 28 లక్షల రూ.98,000లు పెట్టుబడి సాయం విడుదలైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సాయంవల్ల పంట సీజన్‌కు అవసరమైన పెట్టుబడులు సమకూరుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా పంటపొలాల్లో ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ నిలిచింది. రైతులు, గ్రామస్థులు కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సందేశాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. పథకం అమలు, రైతుల ఆదరణపై మోదీ చేసిన వ్యాఖ్యలు అందరినీ ఆకట్టుకున్నాయి. పెట్టుబడి సాయం విడుదలను ప్రజలు ఆసక్తిగా గమనిస్తూ, తమ ఖాతాల్లో డబ్బులు జమ కావడాన్ని ఎదురు చూశారు. ఈ కార్యక్రమం అనంతరం ఎరిక్షన్ బాబు రైతులతో కలిసి పంటపొలాల్లో భోజనం చేస్తూ వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. స్నేహపూర్వకంగా సాగిన ఈ సందర్శన రైతుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు సంబంధిత అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. పంటపొలాల్లోని సహజ వాతావరణంలో జరిగిన ఈ సభ మొత్తం గ్రామానికి పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చింది.

# భక్తులకు మెరుగైన వసతి సౌకర్యాలపై పరిశీలన



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: శ్రీశైల దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పోతుగంటి రమేష్ నాయుడు చొరవతో వారి కృషి ఫలితంగా గతంలో టీటీడీ ఈవోతో సంప్రదింపులు జరిపి శ్రీశైలం వచ్చు భక్తుల సౌకర్యార్థం దోర్నాలలో వసతి, సౌకర్యాల ఏర్పాటు చేయాలని కోరగా అందు నిమిత్తం భూమిని పరిశీలించేందుకుగాను టీటీడీ ఈవో సూచనలతో ఈరోజు టిటిడి ధర్మకర్తల బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి దోర్నాలను సందర్శించారు. దోర్నాల్లో ఉన్నటు వంటి శ్రీశైల దేవస్థానానికి సంబంధించినటు వంటి భూములను పరిశీలించి భక్తులకు మెరుగైన వసతి సౌకర్యాలు అందిం చేందుకు ఏం చేస్తే బాగుం టుంది అనే విషయమై పరిశీలించి ఈ విషయా లను టీటీడీ ఈఓతో, శ్రీశైల దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌తో చర్చించి ఈ కార్యక్రమం అమలుకు శ్రీకారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైల దేవస్థానం ఈఈ నరసింహారెడ్డి, బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వృత్తిపరమైన అభివృద్ధికి టీచ్ టూల్ ఎంతో ఉపయోగం : డిఈవో



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయ ఉపాధ్యాయ వృత్తిపరమైన అభివృద్ధికి టీచ్ టూల్ ఉపయోగపడుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. కిరణ్ కుమార్ తెలిపారు. బుధవారం మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కొత్తపట్నం నందు టీచ్ టూల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ రెండు రోజులు ప్రోగ్రాంలో ఉపాధ్యాయులతో కలిసి చక్కగా నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి అథోటి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ అభ్యాసాలను లక్ష్యంగా చేసుకునే కార్యక్రమం ఫలితాలను అంచనా వేయడానికి పర్యవేక్షణ మూల్యాంకన సాధనంగా ఉపయోగపడుతుంది. మండలంలోని టీచ్ టూల్ ట్రైనింగ్ సెంటర్‌ని విజిట్ చేయటం జరిగింది. ఒక గంట పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా అల్లూరు ఉన్నత పాఠశాల కేజీబీవీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 2 తులసి కుమారి పద్మావతి కొత్తపట్నం హెచ్ఎం బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మందుబాబులతో పరిసరాలను శుభ్రం చేయించిన పోలీసులు



టంగుటూరు, మేజర్ న్యూస్: టంగుటూరు పరిధిలోనే రాగాయ కుంటలో అక్రమ మద్యం సేవించే వారిపై టంగుటూరు ఎస్సై వి.నాగ మల్లేశ్వరరావు ప్రత్యేక చర్యలు తీసుకొని పరిసరాలను శుభ్రం చేయించారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తన సిబ్బందితో కలిసి రాగాయకుంటలో అక్రమంగా మద్యం సేవిస్తున్న వ్యక్తులపై ఆకస్మిక దాడి నిర్వహించి అక్కడ పరిసరాలను మలిన పరిచిన వారికి తగిన హెచ్చరికలు చేసినట్లు ఎస్సై తెలిపారు. సమాజం పట్ల బాధ్యతను గుర్తు చేస్తూ ఆ శుభ్రంగా చేసిన ప్రదేశాన్ని వారి చేతులతో శుభ్రం చేయించినట్లు ఆయన తెలిపారు. సమాజం శ్రేయస్సుకోసం ప్రజలు సహకరించి అనుమానస్పద లేదా చట్ట విరుద్ధ కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ నాగమల్లేశ్వరరావు కోరారు.

## మహిళాసాధికారతపై అవగాహన



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న వ్యవసాయ విద్యార్థులు తమ అభ్యసనలో భాగంగా నిర్వహిస్తున్న జాతీయ సేవాపథకం కార్యక్రమంలో భాగంగా శీలంవారిపల్లె అంగన్వాడీ కేంద్రం నందు మహిళా సాధికారతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గర్భవతులు బాలింతలు మహిళలు శక్తివంతమైన పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని అదేవిధంగా మహిళలు అన్నిరంగాల్లో రాణించడానికి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు గురించి మహిళలతోనే సమాజం అభివృద్ధి చెందుతున్నట్లు గర్భవతులు బాలింతలు తగిన ఆహారం తీసుకుని ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు వ్యవసాయ విద్యార్థులు వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అంగన్వాడీ సిబ్బంది రఫియా, ప్రసన్న, గర్భవతులు, బాలింతలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీకి ఘన నివాళి



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక శాఖ గ్రంథాలయంలో బుధవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నేషనల్ ఇంటిగ్రేష్ డే సందర్భంగా భారతదేశ మొదటి మహిళా ప్రధానమంత్రి దివంగత ఇందిరాగాంధీ 19వ జయంతి సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినట్లు గ్రంథాలయ నిర్వాహకులు జి, వర్ధన రాజు తెలిపారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించినట్లు వర్ధన్‌రా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ తోకల భారతి, జేఎల్ఐ ఎన్ సరళ కుమారి, తెలుగు కాలేజీ అజమా హిందీ టీచర్ బి.బాల సరస్వతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణ టిడిపి ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ఖాసిం




పొదిలి, మేజర్‌న్యూస్:తెలుగుదేశం పార్టీ పట్టణ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులుగా షేక్ మంగాపురం నియమితులయ్యారు. ఆ మీదకు ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కాసిం మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో పట్టణ మైనార్టీ సెలాధ్యక్షుడుగా నియమించాలని పేర్కొన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయనున్నారు. పార్టీ బలోపేతం కోసం తన శక్తికి మించి కష్టపడతారని చెప్పారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన మార్కాపురం శాసనసభ్యులు నారాయణరెడ్డి, మండల, పట్టణ టిడిపి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని మార్కెట్ యార్డులో అన్నదాతల కోసం మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అత్యంత ముఖ్యమైన నిర్ణయం అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ 2025-2026 రెండవ విడత నగదు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి రూ. 5వేలు ప్రధాన మంత్రి నాయకత్వం కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ పథకం కింద రూ. 2వేలు మొత్తం కలిపి రూ. 7వేలు జరుగుతుంది రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వంలు కలిసి సంవత్సరానికి రూ. 20వేలు మొత్తం రైతుల కతాలో జమ చేయడం జరుగుతుంది ఇది భూ యజమానులకే కాకుండా కౌలు రైతులకు కూడా అందజేస్తూ మన ప్రభుత్వం రైతుల పక్షపాతి అని తెలిపారు. ఈ పథకం క్రింద రైతులకు ఆగస్టు నెలలో మొదటి విడత జమ చేయడం జరిగింది



అని రెండవ విడత బుధవారం విడుదల చేసింది ఇందులో మన గిద్దలూరు నియోజకవర్గంలో 37,649 మంది రైతులకు గాను కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వం 25 కోట్ల 38 లక్షలు జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు , కంబం మార్కెట్ యార్డ్ చైర్మన్‌లు బైలడుగు బాలయ్య, పూనురు భూపాల్ రెడ్డి , డైరెక్టర్‌లు, నియోజకవర్గ, పట్టణ నాయకులు, రైతులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ భారీగా పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి పోటీలకు సరస్వతి స్కూల్ విద్యార్థిని ఎంపిక

తాళ్లూరు, మేజర్‌న్యూస్: శ్రీ సరస్వతి హైస్కూల్ విద్యార్థిని అండర్- 17 విభాగంలో ఖోఖో పోటీల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల శ్రీ సరస్వతి విద్యాసంస్థల చైర్మన్ ఏ.వి.రమణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తమ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని ఉల్లి జస్వంత్ రాయ్ పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. తమ పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకి ఎంపిక కావడం పట్ల చైర్మన్ రమణారెడ్డి విద్యార్థిని మెమొంటోతో అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు శ్రీరామమూర్తి పి.ఇ.టి బిజ్జం వికాస్, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

# బగళాముఖి ఆలయానికి ఐఎస్ఓ ఇంటర్నేషనల్ అవార్డు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శక్తి క్షేత్రాలలో ప్రఖ్యాతిగాంచిన శ్రీ బగలాముఖి అమ్మవారి ఆలయానికి ఇంటర్నేషనల్ ఐఎస్ఓ 9001 అవార్డు రావడం బాపట్ల జిల్లాకే తలమానికమని ఈ అవార్డు తన చేతుల మీదుగా ఆలయానికి ఇవ్వటం తన అదృష్టంగా భావిస్తున్నానని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ విలేకరుల సమావేశంలో తెలియపరిచారు. ముందుగా వేద స్వస్తితో హైమ్ ఇంటర్నేషనల్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆలపాటి శివయ్య మాట్లాడుతూ తమ సంస్థ దేశ విదేశాలలో లండన్ ప్రధాన ఆఫీసుగా ప్రాంతీయ కార్యాలయం హైదరాబాదులో ఉన్నదని తమని సంప్రదించిన వారి సమస్త వివరాలు తెలుసుకొని విచారణ జరిపి అన్ని విధాల యోగ్యమని తెలిసిన తర్వాతే అవార్డు ఇవ్వడం జరుగుతుందని అందులో భాగంగా చందోలు బగలాముఖి ఆలయం చరిత్ర ప్రసిద్ధిగాంచినదని దేశవ్యాప్తంగా ఆలయానికి విశేష పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని తెలుసుకున్న తర్వాత ఈ సర్టిఫికెట్ ఇస్తున్నామని తెలియపరిచారు. ముందుగా ఆలయ మర్యాదలతో వేద ఆశీస్సులతో తొలుత శాసనసభ్యులు ని సత్కరించి వేద స్వస్తితో హైమ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆలపాటి శివయ్య ని సత్కరించి వారి వద్ద నుండి సర్టిఫికెట్ శాసనసభ్యులు స్వీకరించి ఆలయ ఈవో జి నరసింహమూర్తికి అందజేస్తూ ఆలయానికి ఇంతటి పేరు ప్రఖ్యాతులు వచ్చు విధంగా కృషిచేసినందులకు ఈవోని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా దేవస్థానం పాలకమండలి చైర్మన్ కలకోట చక్రధర్ రెడ్డి, సభ్యులు కేతరాజు పట్టాభి రామారావు వక్కలగడ్డ ప్రసాదు,ఆలయ పూజారులు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియపరిచారు.



## టిడిపిలో ప్రతి కార్యకర్తకు గుర్తింపు

### - డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: టిడిపిలో కష్టపడిన ప్రతికార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని ప్రభుత్వ కనీసవేతనాల సలహామండలి సభ్యులు, సత్యవీడు నియోజకవర్గ టిడిపి పరిశీలకులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య)అన్నారు. చిత్తూరు జిల్లా సత్యవీడు నియోజకవర్గ టిడిపి సమావేశం పిచ్చాటూరులో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి శంకరరెడ్డి,పరిశీలకులు సురేష్ రాజు, రమణారెడ్డిలతో కలిసి వెంగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంగయ్య మాట్లాడుతూ టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామ స్థాయిలో ప్రజలకు వివరించి టిడిపి బలోపేతానికి కృషిచేయాలని అన్నారు. అదేవిధంగా కష్టపడిన ప్రతికార్యకర్తను గుర్తించి వివిధ పదవుల్లో నియమిస్తున్నారని మనస్పర్థలు లేకుండా కలిసిమెలిసి నియోజకవర్గ ఇంచార్జి శంకరరెడ్డి నాయకత్వంలో టిడిపి అభివృద్ధికి కృషిచేయాలని నాయకులకు కార్యకర్తలకు వెంగయ్య సూచించారు.

# భైరవకోన సందర్శించిన ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి





సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రం భైరవకోనను బుధవారం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం త్రిముఖదుర్గ అమ్మవారు, కాలభైరవేశ్వర, నగరేశ్వరస్వామిలను దర్శించుకుని అభిషేకం విశేష పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి, దేవస్థానం నిర్వాహకులు(ఛైర్మన్) ముప్పాళ్ల శ్యామసుందరరాజు అధ్వర్యంలో ఆర్చకులు ఎమ్మెల్యే ఉగ్రను స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా భైరవకోన అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని భక్తులకు పర్యాటకులకు ఇబ్బందులు లేకుండా అన్నివసతులు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఇఓ వంశీకృష్ణారెడ్డి, ముప్పాళ్ల శ్యామసుందరరాజు, సర్పంచ్ ముప్పాళ్ల శ్యామల, మండల సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ గుంటిమడుగు వెంకటరామరాజు, ముప్పాళ్ల నారాయణ రాజు, యం.వెంకట రాజు, దేవస్థానం సిబ్బంది ఉన్నారు.



## మేఘా కంపెనీ ఎండి కృష్ణారెడ్డిని కలిసిన ఎమ్మెల్యే ఉగ్ర

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మేఘా ఇంజనీరింగ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి.కృష్ణారెడ్డిని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బెంగుళూరు కడప విజయవాడ(బికెవి)గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మిస్తున్న మేఘా కంపెనీ నిర్మాణపనుల పురోగతిపై సమీక్షించేందుకు మండలంలోని ఏ.కొత్తపల్లి మేఘా క్యాంపు కార్యాలయంకు వచ్చిన మేఘా మేనేజింగ్ డైరెక్టర్ పి.వి.కృష్ణారెడ్డిని కలిసిన ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి దుశ్శాలువాతో సన్మానించి నియోజకవర్గ పరిధిలో బికెవి జాతీయ రహదారి నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలు బాధ్యతగా పని చేయాలి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: అంగన్వాడి కార్యకర్తలు గ్రామాల్లో బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో బాలల హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి పౌష్టికాహారంలో ఎలాంటి అవకతవకులు జరగకుండా చూడాలన్నారు. ఏ రోజుకా రోజు పిల్లల బరువులను చూస్తూ గర్భిణుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అంగన్వాడి పాఠశాలలు కాన్వెంట్ స్కూల్లకు సమానంగా ఆంగ్ల బోధన చేయాలని తెలిపారు. ఏమైనా సమస్యలు తన దృష్టికి తెస్తే అవి పరిష్కరించే విధంగా చేస్తానన్నారు. అంగన్వాడి కార్యకర్తలకు మండల కేంద్రాల్లో స్థలాలు ఇస్తానని గతంలో చెప్పి ఉన్నానని ఆ మాటను త్వరలో



తప్పక నెర వేరుస్తానని అన్నారు. జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి తెలిపిన విధంగా ఐసిడిఎస్ ప్రాజెక్టులో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడానికి అధికారులకు సూచించి త్వరలో పూర్తి చేయి స్తానన్నారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలకు ఫ్రీ స్కూల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఆశా బేగం, ఎంపీపీ రామన మహాలక్ష్మి, జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడలలో ప్రతిభ కనబరచి రాణించాలి: ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: 69వ స్కూల్ గేమ్స్ ఉమ్మడి ప్రకాశం జిల్లా అండర్ 14 అండర్ 17 కబడ్డీ కాంపిటీషన్స్, సెలక్షన్స్ కంచర్లవారిపల్లి పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ క్రీడాకారిణులు కబడ్డీ పోటీలలో ప్రతిభ కనబరచి ప్రకాశం జిల్లాకు మంచి పేరు తీసుకరావాలన్నారు. విద్యతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమన్నారు .ఉమ్మడి ప్రకాశం జిల్లా నుండి 250 మంది క్రీడాకారులు, సుమారుగా 70 మంది వ్యాయామ ఉపాధ్యాయులు హాజరయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ విజయభాస్కర్ రెడ్డి ,పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఏ.హజరత్ రెడ్డి, బసవయ్య తెలియజేశారు. ఎంపికైన




అండర్ 14 మరియు అండర్ 17 జట్లు రాష్ట్రస్థాయిలో కర్నూలు జిల్లాలో 22వ తారీఖున జరగబోయే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ప్రకాశం జిల్లా తరపున పాల్గొంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోతు కొండారెడ్డి ,టీడీపి మాజీ మండల పార్టీ కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, చెక్కా వెంకటేశ్వర్లు, శిరీషా కుమారి ,డివిజనల్ కోఆర్డినేటర్లు చిరంజీవి రెడ్డి, భవనం కాశీ విశ్వనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్ల పక్కా భవనాల నిర్మాణానికి స్థల సేకరణ చేయాలి

## ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వెలిగండ్లలో ఎస్సి,బీసీ సంక్షేమ హాస్టల్లో పక్కా భవనాలు నిర్మించుటకు రెవిన్యూ అధికారులు స్థలాన్ని సేకరించాలని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రామన మహాలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ వెలిగండ్లలో సంక్షేమ హాస్టల్లు చాలా సంవత్సరాల నుంచి ప్రైవేట్ భవనాల్లో నడుపుతున్నారని సరైన సౌకర్యాలు లేవు కాబట్టి విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ హాస్టళ్లకు శాశ్వత భవనాలు నిర్మించుటకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తానని అధికారులు స్థలాన్ని త్వరగా సేకరించాలని ఎమ్మెల్యే అన్నారు. విద్యుత్ శాఖ వారు రైతులకు సేవ చేయాలి అలా కాకుండా వేరే రకంగా వారిని ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆ విధంగా జరిగితే వారిపై చర్యలు తప్పక తీసుకుంటానని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి విద్యుత్ ఏఇ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గంలో ప్రభుత్వ భవనాలు మంజూరు చేస్తే అవి తప్పక నిర్మించే టట్టు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అలాకాకుండా ఏ ఒక్క భవనం నిర్మించకుండా వెనక్కి వెళ్ళటం జరగకూడదని ఆయన సభ ముఖంగా అన్నారు. మోటుపల్లి, జాళ్ళపాలెంలో సచివాలయం నిర్మించుటకు సర్పంచులు, రెవెన్యూ అధికారులు స్థలాన్ని సేకరించాలని ఎమ్మెల్యే అన్నారు. కనిగిరి నుండి వెలిగండ్ల వరకు సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు గురవు తున్నారని సిఎస్పురం బస్సులు వెలిగండ్ల మీదుగా కనిగిరి మళ్ళించాలని వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి సర్వీసులు ఎక్కువగా పెంచే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. సర్వసభ్య సమావేశానికి ఆర్టీసీ డిఎం హాజరుకావాలని అలా కాకుండా సమాధానం చెప్పలేని ఉద్యోగులు హాజరైతే సభలో అడిగే ప్రశ్నలకు ఎవరు జవాబు చెప్తారని ఎమ్మెల్యే అన్నారు. వెలిగండ్లలో నిరుద్యోగ యువత కోసం ఐటి శాఖ మంత్రి లోకేష్ తో మాట్లాడి కంపెనీలు తీసుకో రావటానికి సహకరిస్తానని ఇక్కడ రైతులు కూడా ప్రభుత్వానికి సహకరించాలని ఎమ్మెల్యే అన్నారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామన మహాలక్ష్మి, జెడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రామన తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీలు వై భారతి,తాతపూడి సుగుణ, ఎంపీడీవో గంగాధర్, తహసిల్దార్ వాసు, ఏవో శిల్ప, పశువైద్యాధికారి, ఆర్డబ్ల్యూఎస్ పవన్, పంచాయతీరాజ్ బ్రహ్మయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.



## చీమకుర్తిలో వైభవంగా అయ్యప్పస్వామి పడి భజన

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని రెడ్డి బజార్ లో అయ్యప్ప స్వామి పడి భజన భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. హరిహర క్షేత్రం ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యేశ్వరశర్మ ఆధ్వర్యంలో శ్రీ గణపతి పూజ, సుబ్రమణ్య స్వామి పూజ, అయ్యప్ప స్వాములకు కంజుల లక్ష్మా రెడ్డి, ధర్మపత్ని రమణమ్మ లచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురు స్వామి గోపాల స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి భజన, కీర్తనలు, పడి భజన భక్తులను విశేషంగా ఆకర్షించాయి. అయ్యప్ప స్వాములు మాలాదారులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అయ్యప్ప స్వాములు, భక్తులకు సద్ది కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# పీఎం - సీఎం లైవ్ ప్రసారంలో పువ్వాడి వెంకటేశ్వర్లు

## ఎమ్మెల్యే ఉగ్రతో కలిసి మంచం మీదే కూర్చొని పథకాల ప్రత్యక్ష ప్రసారాల వీక్షణ



పామూరు, మేజర్‌న్యూస్: ప్రధాని మోదీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు లైవ్ ప్రసారంలో ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై చారిత్రక సందర్భాన్ని ప్రత్యక్షంగా తిలకించారు. రైతుల ఖాతాల్లో కోట్లాది రూపాయల నిధుల జమతో దేశవ్యాప్తంగా ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. బుధవారం వెలిగండ్లలో నిర్వహించిన లైవ్ కార్యక్రమంలో టిడిపి పామూరు మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమానికి విచ్చేసిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డితో కలిసి వేదికపై ఏర్పాటు చేసిన మంచంపై పక్కపక్కనే కూర్చొని ప్రధానమంత్రి, సీఎం సందేశాన్ని శ్రద్ధగా వీక్షించారు. ఎమ్మెల్యే పక్కన కూర్చొని లైవ్ సందేశాలను ప్రత్యక్షంగా శ్రద్ధగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్యదర్శి అదుసుమల్లి ప్రభాకర్ చౌదరి, క్లస్టర్ ఇంచార్జ్ గుంటుపల్లి శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), తదితరులు పాల్గొన్నారు.

# త్రిపురాంతకేశ్వర స్వామి క్షేత్రంలో వైభవంగా కోటి దీపార్చన





త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ప్రపంచంలోనే సుప్రసిద్ధమైన రాతిశిలా శ్రీ చక్రం మీద అలనాటి రాక్షస శివ భక్తుల నిర్మించిన ఏకైక శివాలయము త్రిపురాంతక క్షేత్రం ఈ క్షేత్రంలో కార్తీకమాసం సందర్భంగా బుధవారం రాత్రి కోటి దీపార్చన కార్యక్రమం కనుల పండుగగా వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని దేవస్థానం కార్యనిర్వహణాధికారి అనిల్ కుమార్, దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు సుబ్బారావుఆలయ ప్రధాన అర్చకులు ధూపాటి విశ్వనాథ శర్మ పాలంక ప్రసాద్ శర్మలు ఆలయ సిబ్బంది పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు సాంప్రదాయ పరంగా ఆనందోత్సాహాలతో ఈ కోటి దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఎంతోమంది భక్తులు కోటి దీపారాధన కార్యక్రమంలో పాల్గొని నియమాలతో దీపాలను వెలిగించి దేవేరులను దర్శించుకుని వెళ్లారు. దిగువ భాగాన గల ఆలయానికి ఎక్కే మెట్లు రమణీయమైన కాంతులతో వెలిగాయి దీంతో ఆలయ పరిసరాలన్నీ విద్యుత్ కాంతుల కన్నా కోటిదీపా ర్చన కాంతులు ఆలయ పరిసరాలన్నీ కాంతులతో శోభాయ మానంగా వెలుగొందాయి. ఈ మాసం అంతా ఉపవాసాలు ఉండి భక్తిశ్రద్ధలతో కార్తీకమాసం పూజలు నిర్వహించిన వారంతా ప్రతి ఒక్కరు ఒక్కొక్క దీపాన్ని వెలిగించి హరహర శివ శివ అంటూ శివనామ స్మరణతో మారోగించి. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఆట జరుపుకోవాలని ఆలయానికి వచ్చిన భక్తులంతా దేవస్థానం వారిని పాలకమండలి వారిని కోరుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ కార్తీకమాసంలో నూతన శోభను చేకూర్చి త్రిపురాంతకం శైవ క్షేత్రం కళకళలాడే విధంగా కోటి దీపార్చన కార్యక్రమం జరిగింది.

# ఐక్య పోరాటాలతోనే మాలలకు రాజ్యాధికారం సాధ్యం

## మాలల ఆత్మీయ సమావేశంలో వక్తలు పిలుపు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : పోరాటాలతోనే మాలలకు రాజ్యాధికారం సాధ్యపడుతోందని వక్తలు పిలుపునిచ్చారు. బుధవారం ఒంగోలులోని అంబేద్కర్ భవన్‌లో బుధవారం జై భీమ్ నాగేశ్వరరావు అధ్యక్షతన మాలల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ కేంద్ర మంత్రి జేడి శీలం, మాజీ ఎంపి హర్షకుమార్‌లతో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ప్రభుత్వాలు మారినా మాలలపై దాడులు ఆగడం లేదన్నారు. మాలలంతా ఐక్యంగా ఉంటే ప్రభుత్వాల మెడలు వంచి హక్కులను సాధించుకోగలమని వివరించారు. ఐక్య పోరాటాలతోనే మాలల రాజ్యాధికారం కైవసం చేసుకోగలమని సూచించారు. దాసరి కోటేశ్వరరావు, ఎం. ఆది నారాయణ, కృపారావు, నత్తల ఆంజనేయులు, కృపారావు, లింగంగుంట రామలింగం, బిటిపి రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు కార్యక్రమ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి డా. హర్షప్రియతమ్ దేవ్ వందన సమర్పణ గాయించారు.

# కమిషనర్‌కు అభినందనల వెల్లువ



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కోడూరి వెంకటేశ్వర రావుకు రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మిని స్ట్రేషన్ (ఆర్‌డిఎంఏ) గా ఉద్యోగోన్నతి లభిం చడం తో బుధవారం కార్పొరేషన్ కార్యా లయం ఉద్యోగులు, సిబ్బంది, పలువురు కార్పొరే టర్లు, కాంట్రా క్టర్లు ఆయన్ను కలిసి అభినందనలు తెలి పారు. కార్పొరేషన్ కార్యా లయ మేనేజర్ పి శ్రీహరి ఆధ్వర్యంలో కమిషనర్‌కు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కమిషనర్‌కు ఉద్యోగోన్నతి లభించిందన్న విషయం తెలుసుకున్న వారు ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు కార్పొరేషన్ కార్యాలయానికి రావడంతో కార్పొరేషన్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో బుధవారం సందడి వాతావరణం కనిపించింది.

# 22న జిల్లా వ్యాప్తంగా పంచాయితీల్లో గ్రామ సభలు

- ఉపాధి హామీ కార్మికులు సభలను సద్వినియోగం చేసుకోవాలి
- డ్వామా పిడి జోసెఫ్ కుమార్ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తలో భాగంగా ఈనెల 22వ తేదీన ప్రకాశం జిల్లావ్యాప్తంగా అన్నీ గ్రామ పంచాయితీల్లో ఒకే సారి గ్రామ సభలు నిర్వహించనున్నట్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జోసెఫ్ కుమార్ తెలియజేశారు. సంబంధిత అధికారులు గ్రామాల్లో సభా ఏర్పాట్లను అవసరమైన చర్యలు తీసుకోవాలని బుధవారం పత్రికా ప్రకటన ద్వారా సూచించారు. పంచాయత్ రాజ్, గ్రామీణ భివృద్ధి శాఖ కమిషనర్ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 22వ తేదీ శనివారం అన్నీ గ్రామ పంచాయితీల్లో గ్రామ సభలు నిర్వహించబడనున్నాయి. ఈ సూచనల మేరకు ప్రకాశం జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయితీలో ఒకేసారి గ్రామ సభల నిర్వహణకు సంబంధిత అధికారులకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పిడి సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీల ఉపాధి శ్రామికులు, గ్రామ సభలో పాల్గొని పథకంలో అందుబాటులో ఉన్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలను నేరుగా అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోగలరు సూచించారు.

**గ్రామ సభల్లో అందే సేవలు....**

1. కొత్త జాబ్ కార్డు దరఖాస్తుల స్వీకరణ : జాబ్ కార్డు కొరకు కొత్తగా దరఖాస్తులు వస్తే స్వీకరించి, మంజూరు చేయవలెను.

2. పని కొరకు దరఖాస్తుల నమోదు : ఉపాధి శ్రామికుల నుండి పని కొరకు దరఖాస్తులు స్వీకరించుట.

3. ఈ-కెవైసి ప్రాసెస్ కారణంగా డిలీట్ అయిన జాబ్ కార్డుల పరిశీలన. ఇటీవల ఈ-కెవైసి సమస్యల వల్ల రద్దు, తొలగింపు అయిన జాబ్ కార్డులు మళ్లీ పరిశీలించి, అర్హులైతే వెంటనే పునరుద్ధరణకు చర్యలు చేపట్టుట.

## రైతుల సంక్షేమమే కూటమి లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి** కొండపి నియోజకవర్గం, మర్రిపూడి మండల కేంద్రంలో నియోజకవర్గ పరిధిలోని 36,808 మంది రైతులకు సంబంధించిన 24.72 కోట్ల మెగా చెక్కును మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణలతో కలసి లబ్ధిదారులకు అందజేశారు. సభలో మంత్రి స్వామి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సాగు భూమి కలిగి ఉన్న భూయజమాని రైతు కుటుంబాలకు, అటవీ భూమి సాగుదారు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 14 వేలు, పిఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 6 వేలు వెరసి సంవత్సరానికి రూ.20 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తూ రైతులను ఆదుకోవడం జరుగుచున్నదన్నారు. ఈ సంవత్సరం ఆగష్టు 2న ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గంలో మొదటి విడత కింద కేంద్ర, రాష్ట్ర నిధులు కలిపి రాష్ట్రంలోని మొత్తం 46,85,838 రైతుల ఖాతాల్లో 3174.43 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. ఈ రోజు రెండో విడత కింద 3135.01 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రెండు విడతలు కలపి మొత్తం 6309 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ప్రకాశం జిల్లాలో రెండో విడత 2.68 లక్షల మంది రైతులకు 180.36 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు.

**వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు: కలెక్టర్ పి.రాజాబాబు**

రైతులకు అన్ని విధాలా అండగా ఉండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. మర్రిపూడి మండలంలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వీటిని సత్వరమే పరిష్కరించేలా ఈ మండలంపై ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టరుకు చెప్తానని కలెక్టర్ తెలిపారు.

**చంద్రన్న పాలనలో అన్నదాతలు ఆనందం: మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య**

ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాస రావు, కనిగిరి ఆర్‌డిఓ కేశవర్ధన్ రెడ్డి, కొండపి నియోజకవర్గం ప్రత్యేక అధికారి కళావతి, నియోజక వర్గ అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు రూ.20 వేలు సాయం




**మొదటి పేజీ తరువాయి** రూ.14 వేలు అందజేయడం జరిగిందని, మిగిలిన రూ. 6 వేలు మూడో విడత చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఎరువుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లి ఆదాయాన్ని పెంచుకోవాలని రైతులకు సూచించారు. 90 శాతం రాయితీతో బిందు సేద్యం పరికరాలను రైతులు అందించడం జరుగుతుందన్నారు. రాయితీపై విత్తనాలు, ఎరువులు, యాంత్రీకరణ పరికరాలను కూడా సకాలంలో రైతులకు అందజేస్తున్నామని తెలిపారు. రైతులు వ్యవసాయ పొలాల్లో సోలార్ ఏర్పాటు చేసుకుంటే రైతులకు ఖర్చు తగ్గుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో కంటే ఎక్కువగానే రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఏ రాష్ట్రంలో లేనటువంటి విధంగా వరి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతులు బ్యాంక్ ఖాతాలకు డబ్బులు జమ చేయడం జరిగిందని తెలిపారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రాజశేఖర్‌బాబు, జయప్రకాష్, ఇంచార్జి జిల్లా వ్యవసాయ అధికారిణి అన్నపూర్ణమ్మ, డిఎంహెచ్‌వో డాక్టర్ విజయమ్మ, ఆర్డీఓ పి.గ్లోరియా, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలి

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో 'పి.యం కిసాన్ సమ్మాన్ నిధి' కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ జి.రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి.రమేష్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి రైతు వ్యవసాయ ఖర్చులను తగ్గించుకుంటూ అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. అదేవిధంగా, ప్రధానమంత్రి ఆశయాలకు అనుగుణంగా, రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలని, తద్వారా భూమి ఆరోగ్యంతో పాటు దేశ భవిత ఆరోగ్యాన్ని కాపాడవచ్చని వివరించారు. అంతేకాకుండా రైతులు ఏకపంట విధానంపై ఆధారపడకుండా, సమీకృత వ్యవసాయ పద్ధతులను అవలంబించడం వల్ల ఆర్థికంగా లాభపడాలని, భూసారం పెంచాలని ఆశించారు. ఈ కార్యక్రమలో డా.సి.హెచ్. వరప్రసాదరావు, ప్రిన్సిపల్ శాస్త్రవేత్త డా. యం. రవీంద్రబాబు , కేవీకే శాస్త్రవేత్తలు డా.టి మానస, డా. టి వేంకటేశ్వర రెడ్డి పాల్గొని రైతులకు వ్యవసాయ సూచన సలహాలను ఇచ్చారు.

# ఎవరెవరికి వాటాలు ఎంతెంత?!

**మొదటి పేజీ తరువాయి** కార్యాలయానికి మార్చుకున్నారు. మెప్మా అనేది పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ అయినప్పటికీ కార్పొరేషన్‌లో ఇదొక భాగమనే విషయాన్ని ఉద్దేశపూర్వకంగానే పక్కన పెట్టారు. దాదాపు ఎనిమిది సంవత్సరాల కిందట ఒక ప్రాజెక్టు డైరెక్టర్ తీసుకున్న వ్యక్తిగత నిర్ణయం వల్ల మెప్మాకు కార్పొరేషన్ కార్యాలయానికి సంబంధాలు తెగిపోయాయి. ఏదైనా స్వయం సహాయక సంఘానికి బ్యాంకు నుంచి రుణాలు మంజూరు కావాలంటే వారి గ్రూపులో తీర్మాణం తీసుకున్న తరువాత కమ్యూనిటి ఆర్గనైజర్ల ద్వారా మున్సిపల్ కమిషనర్ నోటీసుకు వెలుతోంది. కమిషనర్ అనుమతితో మెప్మా ఉన్నతాధికారుల పర్యవేక్షలో బ్యాంకర్లు లోన్లు మంజూరు చేయాల్సి ఉంది. అయితే ఒంగోలులో మాత్రం మున్సిపల్ కమిషనర్ ప్రమేయం లేకుండా అంతా మెప్మా అధికారుల పర్యవేక్షలోనే బ్యాంకు రుణాలు మంజూరు చేయించే కార్యక్రమం గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఈ పరిణామం కూడా ఆశాఖలో అవినీతి, అక్రమాలకు ఊతమిచినట్లయ్యింది. దిగువ స్థాయి సిబ్బంది పనితీరుపై సరైన పర్యవేక్షణ లేక పోవడమే పెద్దఎత్తున అవినీతి జరగడానికి కారణమనే విమర్శలు వినిపిస్తున్నాయి.




**ఆర్‌పిలు ఆడిందే ఆట**

రిసోర్సు పర్సన్‌లు ఆడిందే ఆట.. పాడిందే పాట...అన్నట్లు మెప్మాలో పరిపాలన జరుగుతోంది. నగరంలో సుమారు 4,500 గ్రూపులు ఉంటే ప్రతి 25 నుంచి 30 గ్రూపులకు ఒక రిసోర్స్ పర్సన్ ఉంటారు. వీరంతా కమ్యూనిటి ఆర్గనైజర్లు, సిటి మిషన్ మేనేజర్ పరిధిలో వారి సూచనల మేరకు పనిచేయాల్సి ఉంటుంది. ఒంగోలులో మాత్రం రిసోర్సు పర్సన్‌లు ఆడించినట్లు కమ్యూనిటి ఆర్గనైజర్లు, సిటి మిషన్ మేనేజర్లు ఆడారనే విమర్శలు ఉన్నాయి. పర్యవసానంగానే మెప్మాలో కోట్లాది రూపాయాలు బ్యాంకు రుణాలు రిసోర్సు పర్సన్‌లు కాజేశారని సమాచారం. ఈ అక్రమ సొమ్ములో ఎవరెవరికి వాటాలు ఉన్నాయి. అవినీతిలో మెప్మా ఉన్నతాధికారుల పాత్ర ఏమేరకు ఉందనే విషయాలు ఆశాఖలో జరుగుతున్న అంతర్గత విచారణలో తేలాల్సి ఉంది.

**బ్యాంకులను ఎలా బురిడీ కొట్టించారో!**

బ్యాంకుల నుంచి ఎవరైనా రుణాలు పొందాలంటే అనేక షరతులు బ్యాంకర్లు విధిస్తారు. అనేక ఒరిజనల్ డాక్యుమెంట్లు వారు పరిశీలిస్తారు. కొన్ని సందర్భాలలో క్షేత్ర స్థాయికి వెళ్లి విచారణ చేస్తారు. అన్నీ సక్రమంగా ఉంటే రకరకాల షరతులు పెట్టి వారికి రుణాలుమంజూరు చేస్తారు. స్వయం సహాయక సంఘాలకు కొన్ని నిబంధనల సడలింపు ఉంటుంది. ఈసడలింపునే కొంతమంది రిసోర్సు పర్సన్‌లు బ్యాంకుల నుంచి అక్రమంగా రుణాలు పొందేందుకు వాడుకున్నట్లు తెలుస్తోంది. స్వయం సహాయక సంఘాలలో 10మంది సభ్యులుగా గ్రూపు ఏర్పాటు అవుతోంది. ఆగ్రూపులోంచి కొద్ది కొద్దిగా పొదుపు ప్రారంభమవుతోంది. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్న గ్రూపులు సక్రమంగా తిరిగి చెల్లింపులు చేస్తే వారికి మలి విడతలో బ్యాంకర్లు రెట్టింపు రుణాలు ఇస్తారు. బ్యాంకు నుంచి రుణం మంజూరు అయ్యే సమయంలో గ్రూపులో ఉన్న పది మంది సభ్యులు బ్యాంకర్ల ఎదుట హాజరు కావాల్సి ఉంటుంది. వారంతా బ్యాంకర్ల ఎదుట హాజరైతే వారు సభ్యులను సరి పోల్చుకొని అప్పుడు రుణాలు మంజూరు చేస్తారు. మరి ఒంగోలు నగరంలో నకిలీ గ్రూపులను రిసోర్సు పర్సన్‌లు ఎలా సృష్టించారు.. వందలాది మంది గ్రూపు సభ్యుల ధృవపత్రాలను వారెలా సంపాదించారు.. సభ్యులంతా బ్యాంకుకు హాజరు కాకుండా గ్రూపులకు బ్యాంకర్లు గుడ్డిగా ఎలా రుణాలు మంజూరు చేశారు.. అస్సలు బ్యాంకర్లను రిసోర్సు పర్సన్‌లు ఎలా బురిడి కొట్టించారన్నది మిస్టరీగా మారింది. క్షేత్రస్థాయి పరిశీలన లేకుండా బ్యాంకర్లు రుణాలు మంజూరు చేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈక్రమంలోనే భారీగా అవినీతి జరిగినట్లు తెలిసింది.

**సిఎంఎంను సరెండర్ చేసినా మారని తీరు**

మెప్మాలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను నియంత్రించడంలో సిటి మిషన్ మేనేజర్ విఫలమయ్యామంటూ గత కొన్ని నెలల కిందట అప్పటి సిటి మిషన్ మేనేజర్ కల్పనను ప్రభుత్వానికి సరెండర్ చేశారు. అయినా ఆతరువాత కూడా ఆశాఖలో అవినీతి అక్రమాలు రాజ్యమేలాయి. మెప్మాలో జరుగుతున్న అవినీతికి కేవలం రిసోర్సు పర్సన్‌లే కారణమనేది ఉన్నతాధికారుల విమర్శ. వారు అవినీతికి పాల్పడుతుంటే కమ్యూనిటి ఆర్గనైజర్లు, సిటిమిషన్ మేనేజర్‌లు ఏం చేస్తున్నారు.. ఆనాటి ప్రాజెక్టు డైరెక్టర్లు వీరి మీద ఎందుకు చర్యలు తీసుకోలేదు... అనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. తిలా పాపం తలో పిరికిడు అన్నట్లు బ్యాంకుల నుంచి అక్రమంగా కొల్లగొట్టిన సొమ్ములో ఉన్నతాధికారులకూ వాటాలు ఉన్నాయా.. అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎవరెవరికి వాటాలున్నాయో...అనే చర్చసర్వత్రా జరుగుతోంది.

## జిజిహెచ్‌లో బ్రెయిన్ స్ట్రోక్‌పై అవగాహన




ఒంగోలు, మేజర్‌న్యూస్ : బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆసుపత్రికి వచ్చిన పేషంటును గోల్డెన్ అవర్‌లో కాపాడ కలిగే నైపుణ్యం, వనరులు, ఎక్విప్మెంట్ అందుబటులో ఉంచుకోవాలని, సంబంధిత విభాగాల వైద్యులు సమన్వయంతో పని చేసి పేషంటును సాధారణ స్థితికి తీసుకు రావాలని, ఈ మేరకు సంబంధిత విభాగ వైద్యులు నైపుణ్యం పెంచుకోవాలని ఒంగోలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ కుమార్ వైద్యులకు పిలుపునిచ్చారు. న్యూరాలజి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో బ్రెయిన్ స్ట్రోక్ అవేర్నెస్‌పై జరిగిన ఒక రోజు సెమినార్‌ను అయన జిజిహెచ్ సూపరిండెంట్ డా. మాణిక్యరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ బ్రెయిన్ స్ట్రోక్ లక్షణాలు, అందుకు కారణాలపై ప్రజల్లో విస్తృత అవగాహనా కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సెమినార్‌ను న్యూరాలజి వైద్యులు అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎస్. హరి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా నటరాజ సమన్వయము చేశారు.

## అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకాల క్రింద రూ.5.6 కోట్లు జమ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: అన్నదాత సుఖీభవ పథకం కింద చీమకుర్తి మండలంలోని 8254మంది రైతులకు రూ.5.6కోట్ల నిధులు విడుదల అయ్యాయని చీమకుర్తి మండల వ్యవసాయఅధికారి డి. వి.భాస్కర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.4.13కోట్లు, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద రూ.1.48నిధులు ఆయా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో జమ అయినట్లు మండల వ్యవసాయ అధికారి డివి భాస్కర్ తెలిపారు.

## సీతారాంపురం సచివాలయంలో ఎంపీడీవో తనిఖీ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సీతారాంపురం గ్రామ సచివాలయాన్ని బుధవారం ఆకస్మితముగా తనిఖీ నిర్వహించిన ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోప్రజలకు సేవలు అందించుట కొరకై సమయపాలన పాటించాలని సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా చూడాలన్నారు. అనంతరం రికార్డులు పరిశీలించి తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ ఆలయంలో హుండీ చోరీ



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని గుంటుపల్లి పంచాయతీ కొత్తపాలెం గ్రామంలో గ్రామ దేవత పోలేరమ్మ తల్లి ఆలయంలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. ఆలయంలోని గుడిగంటలు, హుండీలను దొంగలు అపహరించారు. ఆ పక్కనే ఉన్న అభయ ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ఉన్న ఉండిని సైతం లేపుకెళ్ళారు. సమీపంలోని రహదారి పక్కనే దీన్ని పడవేశారు. ఆలయ పూజారి మంగళవారం రాత్రి యధావిధిగానే తలుపులు వేసి ఇంటికి వెళ్లారు. బుధవారం ఉదయం ఆలయం తలుపులు తెరిచి ఉండటంతో చోరీ జరిగిన విషయాన్ని గుర్తించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. చిల్లర దొంగల ఆట కట్టించేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని ఎస్సై నాగరాజు అన్నారు. పనిచేయని కర్మాగారాలలో కేబుల్ వైర్లు,గుడులలో గంటలు, కోడిపుంజులు దొంగతనాలు చిల్లర దొంగల పనేనని,త్వరలో వీరిని గుర్తించి ఆట కట్టిస్తామన్నారు.

## కె.వి.పాలెంలో తడి చెత్త పొడి చెత్త సేకరణపై అవగాహన

చీమకుర్తి, మేజరన్యూస్: మండలంలోని కూనంనేనివారి పాలెం గ్రామ పంచాయతీలో ఇంటింటికి రండి చెప్తా పొడి చెత్త సేకరణ, ఐ. వి.ఆర్.ఎస్. ,కాల్స్ లో 68 శాతంతో ముందు వున్న కె..విపాలెంను బుధవారం మండల డిప్యూటీ ఎంపీడీవో కె.శ్రీధర్ రావు గ్రామ లోని అన్ని మురికి కాలువ లోని సిల్ట్ తొలగింపు, వాటర్ ట్యాంక్ ద్వారా త్రాగునీరు కుళాయిలు, తడి చెత్త, పొడిచేత్త వేరు వేరుగా సేకరణ విధానం, ఎస్‌డబ్ల్యూపిసినకు 3పేస్ విద్యుత్ సౌకర్యంతో భావననిర్మాణలా వ్యర్థలను ప్రసెసింగ్ చేయు ఫైల్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బక్కా శ్రీనివాసరావు, నీటి పంపిణి కమిటీ అధ్యక్షులు వి.నారాయణ, పమిడి శ్రీనివాసరావు మరియు పంచాయతీ అభివృద్ధి ఆఫీసర్ ఎం. శ్యాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టిడిపి నేతకు ప్రమాద భీమా చెక్కు అందజేత

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగర పరిధిలోని ముక్తినూతలపాడు గ్రామానికి చెందిన మొలకపల్లి వెంకటేశ్వర్లు గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించారు. బుధవారం వారి భార్య నారాయణమ్మకి టిడిపి ప్రమాదం భీమా క్రింద రూ 5 లక్షలు రూపాయులు చెక్ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు బండారు మదన్, క్లస్టర్ ఇంచార్జి కామేపల్లి శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు రామాంజినేయులు, యూనిట్ కన్వినర్ రాయపాటి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సుకే అన్నదాత సుఖీభవ: జెసి

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం అమల చేస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ భావన అన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రెండో విడత నిధుల విడుదల కార్యక్రమం బుధవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మండల వ్యవసాయ అధికారి మొహమ్మద్ ఫరూక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరుడు శివప్రసాద్, ఆర్డీవో రామలక్ష్మి, ఏడిఏ లక్ష్మి తదితరులు జాయింట్ కలెక్టర్ భావనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం వ్యవసాయ శాఖ వారు ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం, సేంద్రియ ఎరువుల వాడకం, రసాయనక ఎరువుల వినియోగం గురించి ఏర్పాటుచేసిన స్టాల్స్ ను




పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లు రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు వ్యవసాయ ఖర్చులకోసం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలను ప్రవేశపెట్టి వారికి చేదోడుగా ఉంటున్నారన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు, విత్తనాలు, ఎరువులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు తదితర వనరులను వారికోసం ఏర్పాటు చేస్తున్నారన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు సేంద్రీయ ఎరువుల వాడకాన్ని ముమ్మరంగా ప్రచారం చేసి తద్వారా అధిక దిగుబడులు సాధించేందుకు రైతులకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశారని ఆమె అన్నారు. మొత్తం సబ్ డివిజన్ పరిధిలో 28,634 మంది రైతులకు 18.18 కోట్ల రూపాయలు ఈ పథకం ద్వారా రైతుల ఖాతాలలో జమవుతున్నాయని ఆమె అన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ పద్మా వతి, ఎం ఆర్ కే మూర్తి, సనక శ్రీనివాసరావు, మం డవ తాతాజీ, గోగినేని వసుధ, మల్లాది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వేటపాలెం విద్యార్థినులు రాష్ట్రస్థాయి కబడ్డీకి అర్హత



వేటపాలెం, మేజర్ న్యూస్ : రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో మెరవడానికి వేటపాలెం జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినీలు సిద్ధమయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో కనిగిరి మండలం కంచర్లవారిపాలెం జెడ్పీ హైస్కూల్‌లో గురు వారం జరిగిన అండర్-14, అండర్-17 సెలక్షన్ పోటీల్లో నలుగురు విద్యార్థినీలు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. అండర్-14లో ఎల్. వైష్ణవి, షేక్ నస్రిన్, అండర్-17లో కె. గాయత్రి, పి. హిమబిందు అర్హత సాధించారు. ఈ నెల 22 నుంచి 24 వరకు మచిలీపట్నం, కర్నూలులో జరిగే రాష్ట్ర పోటీల్లో పాల్గొననున్నారు. హైస్కూల్ పీఈటీలు జె. దేవభిక్షం, జె. శ్రావణి, ఉపాధ్యాయులు అభినందించారు.

## అన్నదాత సుఖీభవ పంపిణీలో కూటమి నాయకులు



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ రెండవ విడత నిధులు విడుదల కార్యక్రమం చీరాల నియోజకవర్గ స్థాయిలో చీరాల మండలంలోని బోయిన వారి పాలెం గ్రామంలో బుధవారం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి టి.చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ చీరాల నియోజకవర్గం స్థాయిలో 7,368 రైతు కుటుంబాలకు 4.60 కోట్ల రూపాయల నగదును నేరుగా రైతుల వ్యక్తిగత ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని వివరించారు. చీరాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కౌతరపు జనార్దన్ మాట్లాడుతూ చీరాల మండలంలో 4418 రైతు కుటుంబాలకు 2. 79 కోట్ల రూపాయలు మరియు వేటపాలెం మండలం పరిధిలో 2950 రైతు కుటుంబాలకు 1.81 కోట్ల రూపాయల నగదును రైతుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆప్కో చైర్ పర్సన్ శ్రీమతి సజ్జా హేమలత మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో సేంద్రీయ సాగు పద్ధతులను, ఆధునిక సాగు విధానాలను అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి టి.రత్న కుమారి, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ చిట్టిబాబు గారు, చీరాల మండల తహసిల్దార్ కే. గోపికృష్ణ, చీరాల వేటపాలెం మండల వ్యవసాయ అధికారులు పి. నిర్మలా దేవి , ఎం. సరిత, చీరాల, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ కోటి మోహన్ కృష్ణ మరియు స్థానిక నాయకులు గుద్ధంటి చంద్రమౌళి, చప్పిడి పోలయ్య,బోయిన కేశవులు, కె.వెంకట్రావు,ఎర్రాకుల ప్రసాదు గూడూరు శివరామ ప్రసాద్, కొమ్మనబోయిన రజిని పాల్గొన్నారు.

## ఐఎంఏ రేపల్లె బ్రాంచ్‌కి రాష్ట్రస్థాయి అవార్డు



రేపల్లె మేజర్‌న్యూస్: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రేపల్లె బ్రాంచ్‌కి 2024 25 సంవత్సరంలో చేసిన సీఎం మీ ప్రోగ్రామ్స్‌కి రాష్ట్ర శాఖ అవార్డు ప్రకటించిందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రేపల్లె బ్రాంచ్ కార్యదర్శి ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వసంతం వీరరఘవయ్య బుధవారం తెలిపారు.అనేక రకాల సి ఏం ఇ ప్రోగ్రాంలు గుంటూరు విజయవాడ లోని ప్రసిద్ధ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో సీఎం ప్రోగ్రాం జరిగినవి. ఈ కార్యక్రమానికి సభ్యులైన డాక్టర్లు అనేకమంది పాల్గొన్నారు. రాబోయే కాలంలో ఐఎంఏకి మరిన్ని అవార్డు రావాలని, ఐ ఏం ఏ ద్వారా ప్రజారోగ్య పరిరక్షణలో ఐఎంఏ ముందు ఉంటుందని ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ వసంతం వీరరాఘవయ్య తెలియజేశారు.

## ఉపాధి పనుల కోసం ముందస్తు గ్రామసభ




పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మం డలం చాపలమడుగు గ్రామ పంచాయ తీలో ఉపాధిహామీ పనుల ప్రణాళిక కోసం బుధవారం ముందస్తు గ్రామసభ నిర్వహించారు. ఉపాధి హామీ పథకం ద్వారా రాబోయే సంవత్సరం చేపట్టబో యే పనులకు ప్రజలే దిక్సూచి అన్నట్టుగా ఉపాధిహామీ అధికారులు గ్రామస్తుల అభిప్రాయాలను సేకరించి ప్రణాళికల రూపకల్పన ప్రారంభించారు. ఉపాధిహామీ సిబ్బంది గ్రామ పటాన్ని, గత సంవత్సరం పూర్తయిన పని దినాల పట్టికను ప్రజల ముందుంచి పారదర్శకతను ప్రదర్శించారు. అనంతరం చెరువుల పూడిక తీత కాల్వలు-వాగుల శుభ్రపరచడం, నీటి కుంటలు, చెక్ డ్యామ్‌ల వంటి పనుల, బీడు భూములను, పంట భూములుగా మార్చే విధంగా పనులు చేపట్టాలని,గ్రామ అభివృద్ధి బలోపేతం వంటి పలు అంశాలపై గ్రామస్తుల సూచనలు ఇచ్చారు. సిడిసిఎల్‌ఆర్సి కోర్స్ డైరెక్టర్ శాంసన్, ఎపిఓ పి.మోషే మాట్లాడుతూ ప్రజలే అభివృద్ధికి మార్గదర్శకులని, గ్రామ ప్రజలు కోరుకున్న పనులకే ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులు



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: జిల్లా పరిషత్ హైస్కూల్ చెరువు జమ్ములపాలెం విద్యార్థిని విద్యార్థులు 69వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ హాకీ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపిక అయ్యారు.ఎంపిక కాబడిన విద్యార్థిని, విద్యార్థులు అండర్ 14 బాయ్స్ అండ్ గర్ల్స్ నంబర్ 22 నుండి నవంబర్ 25 వరకు తిరుపతి జిల్లా చంద్రగిరిలో జరిగే పోటీలకు హాజరుకా నున్నారు. ఎంపిక కాబడిన విద్యార్థిని, విద్యార్థులు అండర్ 14 బాయ్స్ విభాగంలో దేవరపల్లి .నిఖిల్, వడ్డీముక్కల. రత్నం,జొన్నలగడ్డ వెంకటేష్,సాలూరి. జస్వంత్, విక్టర్ పాల్,సాత్విక్ బాబు మరిపూడి. చరణ వెంకటేష్,కొట్టే. సంపత్ మేరుగా .యశ్వం త్పల్లపు. బాలసుబ్రమణ్యం ఎంపిక అయ్యారు. అండర్ 14 గర్ల్స్ విభాగంలోబోయిన. వర్ష రేవతి తాడిచెట్టి. ఎఫ్సిబాముద్రబో యిన.బాలవెంకట చంద్రిక, సయ్యద్. ముక్సానా గండికోట. పల్లవి నవంబర్ 27 నుంచి 29 వరకు కడప జిల్లా పులివెందుల లో జరిగే అండర్ 17 బాలుర విభాగంలో విద్యార్థులు సలెక్ట్ అయ్యారు. అండర్ 17 బాలుర విభాగం లో మేరుగ . సిసిం ద్రీ,నర్రా. . నరేష్ బోయిన. మణికంఠ తైదుల. మహేష్ బాబు,కటికల. సుదర్శన్కటికలు. చిట్టిబాబు నవంబర్ 27 నుండి 29 వరకు నెల్లూరు జిల్లా విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో జరిగే అండర్ 17 బాలికల విభాగంలో జరిగే పోటీలకు ఎంపికైయ్యారు. అండర్ 17 గర్ల్స్ విభాగంలో తురుమెల్ల .శాంతి గోవతోటి. వర్షిత,బోయిన. దివ్యశ్రీ,బోయిన్. జాన్సీమరిపూడి. వరలక్ష్మి, నవంబర్ 22 నుంచి 24 వరకు అనకాపల్లి జిల్లా నక్కపల్లి లో జరిగే అండర్ 19 బాలుర విభాగంలో కనగాల సాయి సురేంద్ర ఎర్రజొన్నల చంటి ఎంపిక కాబడ్డారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వెంకట కృష్ణారావు తెలియజేశారు పాఠశాలలో జరిగిన అభినందన సభ నందు బోయిన వీరచంద్ర వ్యాయామ ఉపాధ్యాయులు మరియు గ్రామ ప్రజలు పాఠశాల కమిటీ చైర్మన్ నాగరాజు పాల్గొని విద్యార్థిని విద్యార్థులను అభినందనలు తెలియజేశారు.



## నేటి దినపత్రిక సూర్య కార్యాలయంలో కేక్ కటింగ్

చీరాల, మేజర్‌న్యూస్: చీరాలలో నేటి దినపత్రిక సూర్య పత్రిక కార్యాలయంలో సూర్య బాపట్ల జిల్లా ఇంచార్జి కాటి కమలాకర్ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సూర్య కార్యాలయం ప్రారంభించి ఎనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకొని తొమ్మిదోవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన శుభ సందర్భంలో ఈ కేక్ కటింగ్‌ను నిర్వహించి స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పత్రిక రంగంలో ప్రజా సమస్యలపై అలుపెరుగనిపోరాటలు చేస్తున్న సూర్య యాజమాన్యానికి సిబ్బందికి పాత్రికేయులకు కృతజ్ఞత అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చీరాల టీడీపీ నాయకులు సాయిలవాసుబాబు, నర్రా బ్రహ్మయ్య, పులి వెంకటేశ్వర్లు, చుక్క రాము, పులి కృష్ణ మూర్తి, తోటి జర్నలిస్ట్ మిత్రులు పాల్గొన్నారు.



## గ్రంథాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఆరవ రోజు స్థానిక గ్రంథాలయంలో పాలకురాలు లక్ష్మీ నరసమ్మ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు జయలక్ష్మి ధనలక్ష్మి షాకిర బేగం అనంతలక్ష్మి ఆశలత అమరేశ్వరి స్రవంతి రాములమ్మ ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు నిర్వహించారు. తొలుత ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చిత్రపటాని పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించినట్టు పాలకురాలు లక్ష్మీనరసమ్మ తెలిపారు.



## హాకీ క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎండ్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ఎంపీయుపిఎస్ బొమ్మినేనివారిపాలెం పాఠశాల విద్యార్థులు తిరుపతి జిల్లా చంద్రగిరిలో ఈనెల 22, 23, 24, తేదీలలో జరగబోయే ఎస్‌జిఎఫ్ అండర్-14 రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన సందర్భంగా జిల్లా టిడిపి నాయకుడు, గ్రామ పెద్ద బొమ్మినేని రామాంజనేయులు 20 జతల క్రీడా దుస్తులు మరియు ఎంపికైన 7 గురు క్రీడాకారులు కి అవసరమైన హాకీ సామాగ్రిని మరియు వారికి అవసరమైన ప్రయాణ ఖర్చులకు సంబంధించి ఈరోజు పంపిణీ చేయడం జరిగింది, అని ప్రధానోపాధ్యాయులు శేషిరెడ్డి తెలిపారు. బొమ్మినేని రామాంజనేయులు మాట్లాడుతూ క్రీడాకారులకి, స్కూల్ విద్యార్థులకి సంబంధించి అన్ని విధాలుగా అండగా ఉంటానని క్రీడాకారులు బాగా ఆడి స్కూలుకు మంచి పేరు తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ వంకాయలపాటి ప్రియాంక, మాజీ ఆర్మీ ఉద్యోగి కె.రాము, ప్రకాశం జిల్లా హాకీ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ తిరుమలశెట్టి రవికుమార్, స్కూలు ఉపాధ్యాయులు పాల్గొన్నారని ప్రధానోపాధ్యాయులు శేశిరెడ్డి తెలిపారు.

## నేడు తూమాడులో గ్రామ సభలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈ నెల 20వ తేదీ నుంచి మండల పరిధిలోని తూమాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ పేర్కొన్నారు ఉదయం 9 గంటల నుంచి ఈ గ్రామ సభలో నిర్వహిస్తారని ఈ గ్రామ సభ ముఖ్య ఉద్దేశం ఇంటి పనులతో పాటు స్వామి మిత్ర సర్వే గురించి గ్రామాల్లో ఉన్న ప్రజలకు అవగాహన కల్పించడంపై ఈ గ్రామ సభ ముఖ్య ఉద్దేశమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ గ్రామ సభకు సర్పంచులు, ఎంపీటీసీలు తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన కోరారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

## నియోజకవర్గంలో రూ.28.42 కోట్ల నిధులు విడుదల
## రెండో విడత అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ చెక్కులు పంపిణీ
## ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి





వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో 42303 మందికి 28.42 కోట్ల నిధులు విడుదల చేసి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. బుధవారం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రెండో విడత నిధుల విడుదల జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులతో ముఖాముఖిగా మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ పెట్టుబడుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నాయన్నారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం ఒక్కో ఏడాదికి 6000 మూడు విడతలగా, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం పేరుతో ఏడాదికి 14000 రూపాయలు మూడు విడతలుగా ఇస్తున్నారని తెలిపారు. ఈ పథకం కింద కనిగిరి నియోజకవర్గంలో ఆరు మండలాలకు 42300 మంది రైతులకు గాను అన్నదాత సుఖీభవ పథకం కింద 21.15 కోట్లు, పిఎం కిసాన్ కింద 7.27 కోట్లు అన్నారు మొత్తం 28.42 కోట్లు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ మొత్తం రైతుల ఖాతాలో జమైనట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నా వంతు కృషిగా గడచిన 18 నెలల కాలంలో 600 కోట్ల నిధులు తీసుకురావడం జరిగింద న్నారు. యువతకు నియోజకవర్గంలోనే ఉపాధి కల్పిం చాలని లక్ష్యంతో పీసిపల్లి మండలంలో బయోగ్యాస్ ప్లాంట్‌తో పాటు, ఎంఎస్‌ఎంఈ పార్కు ఏర్పాటుకు కృషి చేశాన న్నారు. అలాగే ఎంతోకాలంగా నిలిచిపోయి ఉన్న గన్నవరం బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పారిశ్రామిక కేంద్రాలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించేందుకు తన వంతు కృషి చేస్తూనే ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, జిల్లా బీసీ అధికారి గవదకట్ల హరికృష్ణ, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు అక్కి శ్రీని వాసరెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు బొబ్బా రమణారెడ్డి, ముక్కు వెంకటేశ్వర్‌రెడ్డి, మండల రైతు అధ్యక్షులు కీసర రమణారెడ్డి, కర్ణాటక భాస్కర్ రెడ్డి సాన జయపాల్ రెడ్డి ఒంగోలు శ్రీనివాసులు, ఏరువ చెంచిరెడ్డి, మినిగ కాశయ్య, పిన్నికా బాలకోటయ్య, బొబ్బ తిరుపతిరెడ్డి, సోము చౌడా రెడ్డి, చిలకల వెంకటేశ్వర్‌రెడ్డి, బొబ్బ రమణారెడ్డి, గంజి రాజశేఖర్‌రెడ్డి, సంపత రాజగోపాల్, గజ్జల రమణారెడ్డి, గజ్జల లక్ష్మణ్‌రెడ్డి, అక్కే వెంకటరమణ మాజీ సర్పంచ్, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు షరీఫ్ తదితరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. బొబ్బా రమణారెడ్డి, మండల రైతు అధ్యక్షులు కేసరి రమణారెడ్డి, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్ పాల్గొన్నారు.

# కూటమితో రైతన్నకు ఆర్థిక భరోసా

- మార్కెట్ యార్డులో ప్రకృతి సేద్యం స్టాల్స్ పరిశీలన
- సబ్సిడీపై రైతుకు మినీ ట్రాక్టర్ అందజేత
- ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
- జగన్ వంచనలతో మోసపోయిన రైతుకు కూటమితో నిజమైన భరోసా
- అన్నదాత సుఖీభవలో ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, మేజర్‌న్యూస్: రైతు జీవితానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకాలు వేలాది కుటుంబాలకు వరంగా మారాయని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మార్టూరు మార్కెట్ యార్డులో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రైతులతో ముచ్చటిం చారు. సీఎం చంద్రబాబు తీసుకువచ్చిన అన్నదాత సుఖీభవ పథకం రైతు జీవితానికి నిజమైన అండ అన్నారు. గత ప్రభుత్వం చేసినట్లుగా కేవలం పేరుకు భరోసా ఇవ్వకుండా, నేరుగా రైతు చేతికి సాయం అందించడమే మా ధ్యేయం అన్నారు. రైతే రాజు నినాదాన్ని కూటమి సర్కారు నిజం చేస్తుందన్నారు. మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ప్రకృతి సేద్యం అవగాహన స్టాల్స్‌ను పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆకుకూరల కూరగాయల స్టాల్ ని పరిశీలించి, రసాయన ఎరువుల వినియోగం తగ్గించి ప్రకృతి పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని వివరిం చారు. సబ్సిడీపై రైతుకు మినీ ట్రాక్టర్ అందజేసిన ఎమ్మెల్యే ఏలూరి నడిపారు. జొన్నతాళి గ్రామానికి చెందిన రైతు జాంద్రజుపల్లి యేసునాదంకు మినీ ట్రాక్టర్‌ను సబ్సిడీలో అందించినట్లు తెలిపారు. రూ.5,24,879 విలువ కలిగిన ట్రాక్టర్‌ను రూ.2,45,000 సబ్సిడీ ప్రభుత్వం అందించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. నియోజకవర్గంలో 37,861 మంది రైతులకు గాను, రూ.25.83 కోట్లు ఈ పథకం ద్వారా లబ్ది జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఎంతో పవిత్రంగా బాధ్యతగా ఈ ప్రోగ్రాం చేస్తుందని తెలిపారు. రైతుల కష్టాలు కొంతైనా తీర్చేందుకు రైతులకు చేదోడు వాదోడుగా ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో ఆయిల్ ఫామ్ పంటకు బంగారు భవిష్యత్తు ఉంటుందని, మార్టూరు, బల్లికురవ మండలాలు పంటకు అనుకులంగా ఉన్నాయని, మన ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆయిల్ ఫామ్ పంటకు ప్రోత్సహకం ఇచ్చేలా అనుమతులిచ్చిందన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలు ఇవ్వటంతో పాటు, 90% డ్రిప్ ఇరిగేషన్‌కు సబ్సిడీ ఇవ్వటం, 50% ట్రాక్టర్ సబ్సిడీ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి లవన్న, మార్క్ఫెడ్ డిఎం కరుణశ్రీ, ఏడీఏలు సుదర్శన్‌రావు, ప్రవీణ, ఎంఆర్ఓ ప్రశాంతి, ఎంపీడీవో శ్రీనివాసరావు, హార్టికల్చర్ ఆఫీసర్ హనుమంతు నాయక్, మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, రంగయ్యచౌదరి, నాయుడు హనుమంతరావు, పిఏసిఎస్ చైర్మన్ హనుమంతరావు దాసరి, నాయకులు ఆదినారాయణ రజాక్ జనార్ధన్, ఫారుక్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాను ప్రథమస్థానంలో నిలపాలి: కలెక్టర్

సూర్యప్రతినిధి బాపట్ల

అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు శరవేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఆయాశాఖల జిల్లా, డివిజన్ స్థాయి అధికారులతో బుధవారం ఆయన సమీక్షించారు. అభివృద్ధిలో బాపట్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని కలెక్టర్ చెప్పారు. అలసత్వం ప్రదర్శించరాదన్నారు. వాడరేవు-చిలకలూరిపేట 167ఏ జాతీయ రహదారి నిర్మాణం వేగంగా పూర్తి చేయాలన్నారు. చీరాల వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తయితే రహదారి నిర్మాణం ముగుస్తుందని గుత్తేదారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇందు కొరకు సికింద్రాబాద్ లోని రైల్వే చీఫ్ ఇంజినీర్‌తో ఫోన్లో మాట్లాడారు. బ్రిడ్జి త్వరగా నిర్మించాలన్నారు. గుంటూరు-నిజాంపట్నం జాతీయ రహదారి పనులు త్వరగా చేపట్టాలన్నారు. నిడుబ్రోలు నుంచి చందోలు వరకు రూ.8 కోట్లతో 4.6 కిలోమీటర్లు నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రహదారి త్వరగా పూర్తి చేయాలన్నారు. రేపల్లె-నిజాంపట్నం, చందోలు-నిజాంపట్నం రహదారి విస్తరణ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. గుంటూరు నుంచి బాపట్ల వరకు నాలుగు వరుసల రహదారి నిడుబ్రోలు మీదుగా బైపాస్ ఉండేలా ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జల వనరుల శాఖ కాల్వను రూ.11 కోట్లతో అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. పర్యాటకుల సంఖ్య మరింత పెరగడానికి చర్యలు తీసుకోవాలన్నారు. నిజాంపట్నం ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్క్ అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తి కాకపోవడంపై ఆరా తీశారు. పనులు నిలిచి పోవడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ ఏడి గాలిదేవుడు, ఆర్‌అండ్‌బి డి అరుణకుమారి, జల వనరుల శాఖ డీఈలు, పర్యటక శాఖ డీఈలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు సీఎం చంద్రబాబు

- ఆర్థిక లోటులోనూ ఆగని రైతు సంక్షేమం
- రైతు పథకాలతో అన్నదాతల్లో ఆర్థిక ఆనందం
- ఎన్నికల హామీలను అమలు చేస్తూ కూటమి సుపరిపాలన
- వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం
- పొట్లపాడులో 'అన్నదాత సుఖీభవ'లో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి





దర్శి, మేజర్‌న్యూస్ : రైతు లేనిదే రాష్ట్రం లేదని నినాదంతో సీఎం చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని అందులో భాగంగా వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికతను ప్రవేశపెట్టి రైతులు అధిక లాభాలు పొందేందుకు పలు పథకాలను ప్రవేశపెట్టారని దర్శి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. కురిచేడు మండలంలోని పొట్లపాడు గ్రామంలో బుధవారం 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' పథకం రెండో విడత నిధులు రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేసే కార్యక్రమాన్ని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాట నిలుపుకొని రైతును నిలబెట్టే ప్రభుత్వం అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రెండో విడత క్రమం తప్పకుండా రైతులు ఖాతాల్లోకి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ. 5 వేలు పీఎం కిసాన్ కింద ప్రధానమంత్రి ఇచ్చే రూ.2 వేలు కలిపి 7 వేలు అర్హులైన ప్రతి రైతుకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్న దృఢ సంకల్పంతో నేడు ఈ పథకాన్ని రైతులకు అంకితం చేశారన్నారు. ఆనాడు తొలివిడత నిధులు మన దర్శి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించారని గుర్తు చేశారు. ఆనాడు కొందరు వైసీపీ నేతలు హేళన చేశారు. ఇప్పుడు ఏం మాట్లాడతారు మాట నిలుపుకోవడంలో మన కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి రుజువైందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, స్పెషల్ ఆఫీసర్ జాంసన్, అగ్రికల్చర్ ఏడి బాలాజీ నాయక్, మండల ఇంచార్జితహసీల్దార్ శ్రవణ్ కుమార్, ఎంపీడీఓ సత్యప్రసాద్, ఐదు మండలాల ఏఓలు, పంచా యతీ అధికారులు, పొట్లపాడు పంచాయతీ సర్పంచ్ జ్యోతి లక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు పిడతల నెమిలయ్య, మోడీ ఆంజనేయులు, మారెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కాట్రాజు నాగరాజు, మాజీ ఎంపీపీ గడ్డం బాలయ్య, మాజీ ఎంపీపీ నాగులపాటి శివకోటేశ్వరావు, పొట్లపాడు అధ్యక్షులు చమిడిశెట్టి శ్రీను, నీటి సంగం డీసీ అధ్యక్షులు, సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు, మార్కెట్ యాడ్ డైరెక్టలు, క్లస్టర్లు, యూనిట్, బూత్ ఇంచార్జిలు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రెండో విడత అన్నదాత సుఖీభవ నిధులు జమ

రేపల్లె, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ పి ఏం కిసాన్ పథకం కింద ప్రతి రైతుకు 7,000 నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోకి జమ అవుతుందని తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు తెలిపారు.బుధవారం పేటేరు పంచాయతీ లో అన్నదాత పి ఏం కిసాన్ పథకం రెండో విడత నిధుల విడుదల కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి మహేష్ అధ్యక్షతన ఘనంగా జరిగి oది. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడు తూ ఆన్‌లైన్‌లో పేరు ఎక్కని రైతులు గ్రామ రెవెన్యూ అధికారి (వి ఆర్ ఓ) సర్వేయర్‌ను సంప్రదించి వివరాలు సరిచేసుకుని పథకం లబ్ధి పొందాలి అని సూచించారు.ఎంపీడీవో రవిబాబు మాట్లాడుతూ రైతు దేశ అభివృద్ధికి వెన్నుముక అని రైతుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధా న్యంగా తీసుకుంటుందని పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి మహేష్ మాట్లాడుతూ






అన్నదాత సుఖీభవ పై ఏం కిసాన్ పథకం రైతులకు అవసరమైన పెట్టుబడి సాయం అందించడంలో కూటమి ప్రభుత్వం కీలకంగా ఉంటుందని తెలి పారు . రైతులకు సంక్షేమం, పెట్టుబడి సహా యం అందించడమే ప్రధాన ఉద్దేశ్యం అని స్పష్టం చేశారు. అదేవిధంగా మట్టి నమూనాల పరీక్షల అవసరం భూమి ఆరోగ్యం గురించి రైతులకు అవగాహన కల్పించారు.నేటి నుంచి డబ్బులు జమ కాకపో యిన రైతులకు ప్రత్యేకంగా పిర్యాదు చేసుకొనే అవకాశం కల్పించబడింది అని చెప్పారు.రేపల్లె మండలం మొత్తం 7,852 రైతు కుటుంబాలకు 5 కోట్లు 18 లక్షల రూపాయలు రెండో విడతగా జమ చేయడం జరిగినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమ ంలో గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి, కనపర్తి రవి కిరణ్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు రావు నెహ్రూ లక్ష్మీ ప్రభాకర్ రావు , అభ్యుదయ రైతులు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, వీఆర్వోలు, సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ పురుషుల దినోత్సవం

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ పురుషుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పురుష ఉపాధ్యాయులకు మహిళా ఉపాధ్యాయులు వాటర్ బాటిల్స్‌ను బహుకరిం చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్రీదేవి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.



## అన్నదాత, పీఎం కిసాన్ నిధుల విడుదల

వేటపాలెం, మేజర్‌న్యూస్ : వేటపాలెం మండలంలోని నాలుగు రైతు సేవా కేంద్రాల్లో శుక్రవారం రెండవ విడత అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధులను అధికారులు విడుదల చేశారు. మండలంలో 2,950 మంది రైతుల ఖాతాల్లో మొత్తం రూ.1.88 కోట్లు జమ అయినట్లు తెలి పారు. ఎమ్మార్వో , ఎంపీడీఓ, ఎంఏఓ, వెటర్నరీ డాక్టర్‌తో పాటు వ్యవసాయ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. రైతు ల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పార దర్శకంగా కొనసాగుతున్నాయని అధికారులు పేర్కొన్నారు.



## కుష్టు నివారణ సర్వేపై అవగాహన

చిన్నగంజాం మేజర్‌న్యూస్:చిన్నగంజాం మండలం సంతరావూరు ప్రభుత్వ వైద్యశాలలో బుధవారం జాతీయ కుష్టు నివారణ సర్వే నిర్వహణపై అవగాహన సమావేశం జరిగింది. జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా. ప్రవీణ్, పిహె చ్‌సి వైద్యాధికారి డా. కె. కీర్తి సరోజ్ మార్గదర్శకత్వంలో జరిగిన కార్యక్రమంలో కుష్టు వ్యాధిని ముందుగానే గుర్తిం చి సమయానికి చికిత్స అందించడం ముఖ్యమని తెలిపారు. ఇంటింటి సర్వే ద్వారా వ్యాధి వ్యాప్తిని తగ్గించే చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. హెచ్ఈఓయు వెంకటరమణ, హెల్త్ సూపర్వైజర్ శ్రీధర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ పురుషుల దినోత్సవం

కనిగిరి, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ పురుషుల దినోత్సవమును పురస్కరించు కొని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలోని పులి వెంకట రెడ్డి పార్క్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మంచి మనిషి సమాజానికి ఒక శక్తి అని పురు షులు కుటుంబ బలమని సమాజ అభివృద్ధికి కీలక భాగస్వాములని తెలిపారు. వారి ఆరోగ్యం, భావోద్వేగ సమతుల్యత, బాధ్యతలు, సవాళ్లపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఈ రోజున ముఖ్య ఉద్దేశమని అన్నారు. పురుషులు కుటుంబం, ఉద్యోగాలు,సామాజిక బాధ్యతలను సమతుల్యం చేస్తూ ఎదుర్కొనే ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు, భావోద్వేగ ఇబ్బం దులపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తెలిపారు.లింగ సమానత్వాన్ని ప్రోత్సహి ంచాలని అన్నారు.ఆత్మహత్యలను నివారించడం లోనూ మానసిక ఆరోగ్యానికి పెంపొందిం




చడంలో పురుషులకు సమాజం తోడ్పడాలని కోరారు.గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో పురుషుల్లో ఒత్తిడి, డిప్రెషన్ వంటి సమస్యలు ఎక్కువయ్యాయని దానిని తగ్గించి నిర్మూలిం చడమే లక్ష్యంగా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నా మని తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో మహిళా సాధికారతకు లైంగిక వేధింపుల నివారణకు మహిళా సంక్షేమం కొరకు మహిళా కమిషన్ ఏ విధంగా ఏర్పాటు చేశారో పురుషులకు కూడా ఒక కమిషన్ ఏర్పాటు చేయాలని చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, గుడ్ హెల్ప్ రమేష్ బాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: మరుగుదొడ్ల శుభ్రతపై ప్రజలు దృష్టి సారించాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రత పాటించాలని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం కనిగిరి పురపాలకసంఘం కార్యాలయంలో మునిసిపల్, డెటాల్ బనేగా స్వస్థ్ ఇండియా-సార్డ్స్ అధ్వర్యంలో వరల్డ్ టాయిలెట్ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రజలు బహిరంగ మల, మూత్రవిసర్జన చేయకుండా మరుగుదొడ్లను వాడాలని తెలిపారు. మరుగుదొడ్లను వాడిన తర్వాత శుభ్రంగా ఉంచుకోవాలని లేని యెడల అనేక బ్యాక్టీరియాల వలన జబ్బుల బారిన పడుతున్నారని తెలిపారు. మరుగుదొడ్ల శు భ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సంస్థ నిర్వాహకులు తోడేటి లక్ష్మి మాట్లాడుతూ



మరుగుదొడ్డి ప్రాధన్యత, శుభ్రతను వివరిస్తూ ప్రతి ఏడాది వరల్డ్ టాయిలెట్ డే నిర్వహి స్తున్నట్లు తెలిపారు. మరుగుదొడ్ల శుభ్రతపై ప్రజలు మరియు చేతులు శుభ్రత పై దృష్టి సారించాలని 2013లో ఐక్యరాజ్యసమితి వరల్డ్ టాయిలెట్ దినోత్సవం అధికారికంగా ప్రారం భించిందన్నారు. పారిశుధ్యపై మెరుగైన సేవలు చేసిన వారిని గుర్తించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ చేన్నకేశవులు, సచివాలయ శానిటరీ సెక్రెటరీలు లోకేష్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ నిధులు

వేటపాలెం మేజర్ న్యూస్ : మండలంలోని చల్లారెడ్డి పాలెం ఆర్బికే కేంద్రంలో పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ పథకం రెండవ విడతనిధులను రైతుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో రూ.7,000 చొప్పున జమ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ టిడిపి అధ్యక్షుడు కీర్తి పూర్ణ మాట్లాడుతూ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశాల మేరకు సహాయాలు



నేరుగా రైతులకు చేరడం హర్షణీయమన్నారు. అనంతరం యూరియా ఎరువులను అర్హులైన రైతులకు అందజేశారు. స్థానిక నాయకులు, రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

బాపట్ల టౌన్ , మేజర్‌న్యూస్: పట్టణంలోని శాఖా గ్రంథాలయం నందు మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీమతి పి సత్యవతి తెలుగు టీచర్ ఎం దుర్గ, భవాని విచ్చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఇందిరా గాంధీ జీవిత చరిత్రను బాలికలకు తెలిపి ఇందిరాగాంధీ ఎంతో ధైర్య సాహసాలు కలిగిన వారిని వారు మన దేశానికి తొలి మహిళా ప్రధాని అని బాలికలకు తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థినీలు ధైర్యసాహసాలు కలిగి ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. సందర్భంగా విద్యార్థినిలకు డ్రాయింగ్ పోటీలను నిర్వహించి ఈ పోటీలకు జి వెంకటేశ్వరరావు వ్యవహరించారు, శాఖా గ్రంథాలయం అధికారి ఏ శివాజీ గణేషన్ పర్యవేక్షించి ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్స్ చెందిన ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

బాపట్ల మేజర్‌న్యూస్ : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా బుధవారం బాపట్ల శాఖ గ్రంథాలయమునందు ఉదయం 10 గంటలకు మహిళా దినోత్సవం జరిపి ఉన్నాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏవిటి స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పి సత్యవతి , తెలుగు టీచర్ ఎం దుర్గా, మరియు భవాని వచ్చి ఉన్నారు. సత్యవతి తన ప్రసంగంలో ఈరోజు ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఇందిరా గాంధీ జీవిత చరిత్రను బాలికలకు తెలిపి ఉన్నారు .ఇందిరా గాంధీ ఎంతో ధైర్య సాహసాలు కలిగిన వారిని, వారు మన దేశానికి మొదటి మహిళా ప్రధాని అని బాలికలకు తెలిపి ఉన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలను నిర్వహించి ఉన్నాము .ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా జీ. వెంకటేశ్వరరావు వ్యవహరించి ఉన్నారు. ఈ పోటీలను గ్రంథాలయ అధికారి ఏ. శివాజీ గణేషన్ పర్యవేక్షించి ఉన్నారు .ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్స్ చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ,గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## చీరాల-కొత్తపేట రోడ్డును వేగంగా పూర్తి చేయాలి: షేక్ జిలానీ

చీరాల, మేజర్‌న్యూస్ : చీరాల నుంచి కొత్తపేట వెళ్లే రోడ్డులో చేపడుతున్న మరమ్మత్తులను త్వరిత గతిన పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులో తీసుకురావాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని డిమాండ్ చేశారు. గత కొన్ని నెలలగా చేపడుతున్న మారమ్మత్తులు నత్త నడకన సాగుతుండటంతో ప్రయాణికులు, ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఆరోపించారు. చీరాల నుంచి ఒంగోలుకు వెళ్లే ప్రధాన రహదారి గావడంతో పాటు ప్రభుత్వ అస్పటల్ , పలు ప్రైవేట్ వైద్యాశాలకు వెళ్లే ప్రధాన మార్గం అవడంతో అత్యవసర సమయంలో ప్రజలు రాకపోకలు సాగించలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో చేయాలనుకోరారు. కార్యక్రమంలో అల్తాఫ్, శ్రీను, నాగూర్, రహమతుల్లా, అలీ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## భారత రాజ్యాంగ దినోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయండి

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మున్సిపాలిటీలోని మాలల జేఏసీ ఆఫీసు నందు బుధవారం భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం కోటలో జరుగు రాష్ట్ర స్థాయి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాల సంఘాల నాయకులు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదలవాడ బాల గురవయ్య, ప్రకాశం జిల్లా మాల జేఏసీ ఉపాధ్యక్షులు కలవకురి శాంతరాజు, అఖిలభారత మాల సంఘాల జేఏసీ కన్వీనర్ యర్రజాల బాల నారాయణ, జిల్లా జేఏసీ నాయకులు స్వర్ణ యానాది, రిటైర్డ్ ఉపాధ్యాయులు పందిటి చిన్న కొండయ్య, రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ కుడారి కొండయ్య, రిటైర్డ్ ఎన్టిపిసి ఉద్యోగి జొన్నలగడ్డ చిన్న వెంకటయ్య, ఖిలాయ్ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు ఆత్మకూరి బాలయ్య, పాపా పత్తిని రాములు, కనిగిరి జేఏసీ నాయకులు దమ్ము శ్రీనివాసులు, జొన్నలగడ్డ ధర్మేంద్ర, కొటికల బాల బాదుర్ల పాల్గొని రాష్ట్ర నలుమూలల నుంచి మాలలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయవలసిందిగా తెలియజేశారు.

## ఎన్‌ఎంఎంఎస్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.పురుషోత్తం ఆశీస్సులతో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఐదవ మెగా గ్రాండ్ ఎన్ఎంఎంఎస్ నమూనా పరీక్షకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎస్టీయూ బాపట్ల జిల్లా అధ్యక్షుడు బడుగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుడివాడ అమర్నాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ నమూనా పరీక్ష విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందిస్తోందన్నారు. ఈసారి కూడా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులందరూ పాల్గొని ఎన్ఎంఎంఎస్ ప్రధాన పరీక్షకు ముందస్తు సాధన చేసుకోవాలని చెప్పారు. పరీక్షను చెరుకుపల్లిలోని గుళ్లపల్లి ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 24న సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష పూర్తిగా ఇంగ్లీషు మీడియంలోనే జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరవ్వాలనుకునే విద్యార్థులు ఈ నెల 22 లోపు తమ పేర్లను ముందుగానే వెంకట సుబ్బారావు సెల్ : 8466858723 కు సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించారు. పరీక్ష పత్రాలు, భోజన ఏర్పాట్లు ముందుగా చేయాల్సి ఉండటంతో ఆలస్యంగా నమోదు చేసుకునేవారికి అవకాశం ఉండదని తెలిపారు. పరీక్షకు వచ్చే విద్యార్థులు ప్యాడ్, నల్ల ఇంకు కలం తీసుకురావాలని, పరీక్ష సమయానికి అరగంట ముందే హాజరు కావాలని చెప్పారు. పరీక్ష రాసే విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలో మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన వారికి ప్రత్యేక పతకాలు, ప్రమాణపత్రాలు, నగదు బహుమతులు అందజేయనున్నట్లు అలాగే ప్రతి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని తెలిపారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి: వ్యవసాయధికారి

అద్దంకి, మేజర్‌న్యూస్: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగపరచుకోవాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. గోపాలపురం మరియు అద్దంకి గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగం గా వ్యవసాయాధికారి మాట్లాడుతూ వరికి క్వింటాల్ కి గ్రేడ్ ఏ రకం కి 2389 రూపాయలు ప్రభుత్వం మద్దతు ధర లభిస్తుందని, గ్రేడ్ బి కి 2369 రూపాయలు మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. రైతులకు గోతాలు మరియు రవాణా కి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. తేమ శాతం 17 కు లోపు ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు గ్రామ వ్యవసాయ సహాయకులు శివాని, యర్రా రాఘవయ్య, యర్రా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఆర్థిక సాధికారత కోసమే స్వామిత్వ





కొమరోలు, మేజర్‌న్యూస్: సామాజిక ఆర్థిక సాధికారత కోసమే స్వామిత్వ నిర్వహించి ప్రజలకు మేలు చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో ఎస్.సత్యం సూరవారిపల్లి గ్రామపంచాయతీ బెడుసుపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన స్వామిత్వ గ్రామసభలో తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచి బోయిల్లా కాశమ్మా అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇది సామాజిక-ఆర్థిక సాధికారతను, స్వీయ సాధికారతను ప్రోత్సహించడానికి కేంద్ర-రంగ పథకంగా 2020 ఏప్రిల్ 24న భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన ఆస్తి సర్వే కార్యక్రమం. 2021 నుండి 2025 వరకు దేశవ్యాప్తంగా 6.62 లక్షల గ్రామాలను ఈ పథకంలో సర్వే స్వామిత్వ అంటే గ్రామ ప్రాంతాలలో గ్రామాల సర్వే మరియు ఇంప్రూవైజ్డ్ టెక్నాలజీతో మ్యాపింగ్ ఇది గ్రామీణ భారతదేశానికి సమగ్ర నివాస ఆస్తి యాజమాన్య పరిష్కారాన్ని అందించే లక్ష్యంతో గ్రామాల సర్వే గ్రామ ప్రాంతాలలో మెరుగైన సాంకేతికతతో మ్యాపింగ్ చేయడం లేదా స్వామిత్వ భారతదేశం లోని పౌరులకు వారి ఆస్తిని రుణాలు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కోసం ఆర్థిక ఆస్తిగా ఉపయో గించుకునేలా చేయడం. ఈ సందర్భంగా గ్రామంలో స్వామిత్వ ద్వారా నిర్వహించిన సర్వేను స్థానిక సర్పంచ్ కాశమ్మ అధ్యక్షతన తీర్మానం చేసి, యజమానుల అంగీకారం తీసుకొని, ఎటువంటి ఫిర్యాదులు నమోదు కాకపోవటంతో స్వామిత్వ సర్వేను ధ్రువీకరించి 118 మందికి వారికి సంబంధించిన పత్రాలను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి, విఆర్ఓ, సర్వే సిబ్బంది, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆరవ రోజు ఇందిరా గాంధీ జయంతి మహిళా దినోత్సవం కార్యక్రమానికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు వాణి ముఖ్య అతిథిగా హాజరై ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన దేశ తొలి మహిళా ప్రధానిగా మంచి పరిపాలన అందించి ఉక్కు మహిళగా పేరు ప్రఖ్యాతలు పొందారని అన్నారు. తన తండ్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ తో కలిసి స్వాతంత్ర ఉద్యమంలో ఆమె పాల్గొన్నారని పరిపాలన సమయంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చినటువంటి ఘనత ఆమెకు దక్కిందన్నారు. గరీబీ హటావో అనే నినాదంతో పేద బడుగు బలహీన వర్గాలకు ఆమె దగ్గరయ్యారని 20 సూత్రాల పథకంతో ఆమె మంచి పరిపాలన అందించి భారత దేశంలో ఒక గొప్ప మహిళా నాయకురాలిగా నిలిచిపోయారని మహిళలు అందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మహిళలు ధైర్యంగా నిలబడి కుటుంబ బాధ్యతలతో పాటు ప్రజాసేవలో కూడా మమేకం కావాలని ఆమె పిలుపునిచ్చారు. గ్రంథపాలకుడు అహ్మద్ షరీఫ్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాడే బాయ్ కదరఖాన్ మెప్మా మహిళలు ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అనధికారిక నిర్మాణాలకు చివరి అవకాశం



రేపల్లె, మేజర్‌న్యూస్ :అనధికారిక నిర్మాణాలు ప్లాట్ల క్రమబద్ధీకరణకు చివరి అవకాశం ఉందని రేపల్లె మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు తెలిపారు. 1985 నుండి 31 8 20 25 వరకు పురపాలక సంఘ పరిధిలో అనుమతులు తీసుకోకుండా చేపట్టిన అనధికారిక కట్టడాలు అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలు క్రమబద్ధీకరణ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. 12 .11. 25 నుండి 120 రోజుల్లోగా ఆన్లైన్లో లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు తో పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు సబ్ రిజిస్టర్ జారీ చేసిన ఈసీ. మార్కెట్ వాల్యూషన్ కాపీ బిల్డింగ్ ప్లాన్ బిల్డింగ్ ఫోటో ఇతర సంబంధిత పత్రాలతో పాటు ప్రాథమిక ఫీజు పదివేల రూపాయలు చెల్లించవలసి ఉంటుందన్నారు కావున పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి భవనాలను క్రమబద్ధీకరణ చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## పంచాయతీ భవనానికి స్థలం కేటాయింపు



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బాదినేనిపల్లె గ్రామపంచాయతీ భవనానికి బుధవారం నాడు స్థానిక ఎంపీడీవో స్థానికొమ్ము సత్యం ఆధ్వర్యంలో అధికారులు స్థలాన్ని పరిశీలించి భవన నిర్మాణం కొరకు డిపార్ట్మెంట్ కు అప్పగించడం జరిగింది. గ్రామపంచాయతీ భవనానికి 36 లక్షల నిధులు మంజూరు కాగా ఇంతవరకు స్థలం లేక నిర్మాణం ఆగి ఉండటంతో ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో జెసిహెచ్ చెన్నారావు, పిఆర్ స్పెషల్ ఏఈ సుబ్బారావులతో కలిసి పాఠశాల పక్కనే ఉన్న గ్రామకంటానికి సంబంధించిన సర్వే నెంబర్ 64/3లో ఆరు సెంట్ల స్థలాన్ని అనుకూలంగా ఉంటుందని, పరిశీలించి అదే స్థలాన్ని ఖరారు చేసి నిర్మాణం కొరకు సంబంధిత డిపార్ట్మెంట్కు అప్పగించడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జయరామిరెడ్డి, కాంట్రాక్టర్ వీరం రెడ్డి కృష్ణమోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేష్, విఆర్ఓ రాజేశ్వరి, సర్వేయర్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో విద్యార్థినులకు రన్నింగ్ పోటీలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలకేంద్రం నిజాంపట్నం వైయస్సార్ శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం గ్రంథాలయాధికారిణి నాళం విజయలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థినులకు రన్నింగ్, స్కిప్పింగ్ ఖోఖో ఆటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి ఎన్. విజయలక్ష్మి, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు షేక్ తాజుద్దీన్, కొల్లిపర శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉల్లాస్-అక్షరాంధ్ర శిక్షణ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉల్లాస్-అక్షరాంధ్ర ప్రోగ్రాంలో భాగంగా బుధవారం మండల ఎంపిడిఓ కార్యాలయంలో శిక్షణా తరగతులు నిర్వహించారు. ఎంపిడిఓ కె. ధనలక్ష్మి అధ్యక్షతన, ఉపాధి హామీ ఎపిఓ లక్ష్మీదేవి పర్యవేక్షణలో కొణిదల మనోరంజన్ బాబు శిక్షణ ఇచ్చారు. చదువుకోని వయోజనులకు దైనందిన జీవితంలో ఉపయోగపడే చదవడం, రాయడం నేర్పించడం లక్ష్యమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎపిడిఓ ధనలక్ష్మి, జేఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## బాల కార్మికుల గుర్తింపు

వేటపాలెం, మేజర్‌న్యూస్ : బాపట్ల జిల్లా కలెక్టర్ డా. వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ బృందం బుధవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సాయి జ్యోతి ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడుల్లో ఆరుగురు బాల కార్మికులు బయటపడ్డారు. చిన్నారులను పనుల్లో పెట్టుకోవడం నేరమని, అలాంటి యజమానులపై చట్టం ప్రకారం చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. గుర్తించిన బాల కార్మికులను రక్షణలోకి తీసుకుని, పునరావాసానికి చర్యలు ప్రారంభించినట్టు తెలిపారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తిరుపతిరావు, బడుగు కిషోర్, రాజా సాల్మన్, శుభకిరణ్, రేణుక పాల్గొన్నారు.



## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

చిన్నగంజాం, మేజర్‌న్యూస్ : చిన్నగంజాం మండలంలోని చిన్నగంజాం శాఖా గ్రంథాలయంలో బుధవారం గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మహిళా దినోత్సవం, ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమా లలతో నివాళులర్పించారు. అనంతరం గ్రంథపాలకుడు అలహరి ముహన లక్ష్మీ నరసింహాచార్యాలు, ప్రధానోపా ధ్యాయుడు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో లెమన్ స్పూన్ పోటీలు ఏర్పాటు చేశారు.

# అన్నదాత సుఖీభవతో రైతుల్లో ఆనందం: గ్లోరి యానెట్ సోపాటి

పిట్లవాని పాలెంమేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రైతులకు గుడ్ న్యూస్ ఏపీ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధులు విడుదల చేసింది వైఎస్సార్ కడప జిల్లాలో జరిగిన కార్యక్రమంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు విడుదల చేశారు. శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ నందిరాజుతోట రైతు సేవా కేంద్రం నందు లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏపీలోని 47 లక్షల మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.3200 కోట్ల నిధులు విడుదల చేసింది. ఒక్కో రైతుకు రూ.7000చొప్పున జమ చేశారు ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.5000 కాగా.. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ యోజన కింద రూ.2000



అందిస్తోంది. అన్నదాత సుఖీభవ పథకం నిధులు విడుదలతో ఇది మంచి ప్రభుత్వం ఇది మన ప్రభుత్వం అని గ్రామాల్లో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు రైతు సేవా కేంద్రాలలో ఎల్ఈడి స్క్రీన్ ద్వారా అన్నదాత సుఖీభవ ప్రారంభ కార్యక్రమాన్ని డాక్టర్ గ్లోరి కోమలి సొసైటీ ప్రెసిడెంట్ ఉయ్యూరి వెంకటేశ్వరరావు సంగుపాలెం గ్రామ సర్పంచ్ శివ కుమారి కోడూరు సర్పంచ్ శ్రీనివాసరావు అగ్రికల్చర్ అసిస్టెంట్ సునీత మరియు ధన్యత గ్రామ సచివాల సిబ్బంది రైతులు గ్రామస్తులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరీ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ అమలులో భాగంగా తొలివిడత కింద రూ.7000, రెండో విడత కింద రూ.7000 అందించారు. మూడో విడత కింద రూ.6000 రైతుల బ్యాంక్ ఖాతాల్లో 2026 జనవరి ఆఖరు లేదా ఫిబ్రవరి నెలలో జమ చేసే అవకాశం ఉందని ఈ సందర్భంగా తెలియజేశారుసూపర్ సిక్స్ సూపర్ హిట్ అని కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చు టలో చిత్తశుద్ధి కలిగి ఉంటుందని ఈ సందర్భంగా మాట్లాడారు.



## రేషన్ దుకాణాల్లో తనిఖీ

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: తూనికలలో తేడాలు చూపించే వారిపై చట్టపరమైన తీసుకోవడం జరుగుతుందని తూనికలు కొలతల శాఖ అధికారి రామదాసు అన్నారు. బుధవారం మండలంలోని రేషన్ దుకాణాలలో ఉన్న కాటాలను పరిశీలించారు. కాటా సీలు, తూకము పరిశీలించి కాటాలపై స్టాంపులను వేశారు. స్టాంపులు లేని కాటాలను వాడకూడదని అలా వాడే వారిపై చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగుల పున్నారావు, జిల్లా అధ్యక్షులు రవిచంద్రరెడ్డి, దుర్గాప్రసాద్, గంగా రత్తయ్య, రజిని, సుబ్రహ్మణ్యం ప్రసాద్, వేణు తదితరులు పాల్గొన్నారు.



## రైతు సదస్సులో మండల ఎన్డీఏ నాయకులు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: బుధవారం వెలిగండ్లలో పియం కిసాన్ అన్నదాత సుఖీభవ రెండవవిడత నిధుల విడుదల సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సమావేశంలో మండల కూటమి నాయకులు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి,ముఖ్యమంత్రి సందేశాన్ని వీక్షించి అనంతరం జరిగిన రైతుల సదస్సులో పాల్గొని విశ్వసనీయతకు నమ్మకానికి మారుపేరుగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలబడుతుందని అందుకు నిదర్శనం పియం కిసాన్,అన్నదాత సుఖీభవ నిధుల విడుదల అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్డీఏ కూటమి నాయకులు యం.లక్ష్మణయాదవ్, గల్లా చెన్నయ్య, బొర్రాజు శ్రీనివాసులు(లాయర్), చావా చంద్రశేఖర్, మిరియం మల్లికార్జున, రవణయ్య తదితరులు ఉన్నారు.

## అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నగదు విడుదల



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: బేస్తవారిపేట గ్రామంలో రైతు భరోసా కేంద్రం నందు బుధవారం అన్నదాతల కోసం మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అత్యంత ముఖ్యమైన నిర్ణయం అన్నదాత సుఖీభవ, పియం కిసాన్ 2025-2026 రెండవ విడత నగదు పంపిణీ వర్చువల్ విధానంలో రైతులకు సూచించడం జరి గినది. మండలంలో అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ రైతు లబ్దిదారులు 7616 మంది ఉండగా6426 మంది రైతులకు 1.29 కోట్లు రైతుల అకౌంట్లోకి జమ చేయబడినవని బేస్తవారిపేట రైతు సేవా కేంద్రం పరిధిలో 616 ఉండగా600 మందికి రైతులకు గాను 42 లక్షల రూపాయలు రైతులు అకౌంట్లో నందు జమ చేయబడు తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బేస్తవారిపేట పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణారెడ్డి, వీఆర్వోలు రాజశేఖర్ రెడ్డి, చెన్నమ్మ, వివిఏ ప్రవీణ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.




## పందిళ్లపల్లిలో పీఎం కిసాన్ నిధుల జమ

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం పందిళ్లపల్లి ఆర్బీకే కేంద్రంలో పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ రెండవ విడత నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.7,000 చొప్పున జమ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశాల మేరకు సహాయ నిధులు నేరుగా రైతులకు చేరడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం ఏఓ శ్రీదేవి, పంచాయతీ సెక్రటరీ మాల్యాద్రి, హార్టికల్చర్ అసిస్టెంట్ సౌజన్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రేస్ ఫౌండేషన్ మృతుని కుటుంబానికి చేయూత



అమృతలూరు(భట్టిప్రోలు)మెజర్ న్యూస్: మండల కేంద్ర మైన అమృతలూరు గ్రామానికి చెందిన మానుకొండ రాజేష్(35) కొల్లిపర మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయమై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి గుంటూరు జిజిహెచ్ నందు మృతి చెందారు.ఈవిషయం తెలుసుకున్న వెంటనే గ్రేస్ ఫౌండేషన్ అధినేత స్పందించి రూ 5000 లు ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందజేశారు.ఆ సందర్భంగా గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ కైతేపల్లి షాలెం రాజు మాట్లాడుతూ రాజేష్ మృతి చెందడం బాధా కరమైన విషయం అన్నారు.ఆ కుటుంబానికి రాజేష్ లేని లోటు తీరనిది అన్నారు. అవకా శమున్నంతవరకు ప్రతి ఒక్కరికి గ్రేస్ ఫౌండేషన్ సేవలు అందించే విధంగా ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు సంగస్తులు గ్రేస్ ఫౌండేషన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## అనుమానాస్పదంగా యువకుడి మృతి

వేటపాలెం మేజర్ న్యూస్ : వేటపాలెం మండలంలోని బాలాజీ నగర్‌లో బుధవారం చోటుచేసుకున్న విషాద ఘటన స్థానికంగా ఆందోళన సృష్టించింది. బెల్లం హరిబాబు (36) అనుమానాస్పద రీతిలో మృతి చెందాడు.ఈ సందర్భంగా మృతి చెందిన హరిబాబు భార్య వెంకటేశ్వరమ్మ వివరాలు తెలియజేస్తూ తన భర్త మద్యం సేవించి ఇంటికి వచ్చి, అపస్మారక స్థితిలో పడిపోయాడని, నోటి వెంట నురగ రావడంతో తక్షణమే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చానని తెలిపింది. అంబులెన్స్ సిబ్బంది చేరుకుని పరిశీలించినప్పుడు అప్పటికే హరిబాబు మరణించి ఉన్నాడని నిర్ధారించారు.తదనంతరం మృతదేహాన్ని స్వగ్రామమైన ఉప్పుగుండూరుకు తరలిస్తుండగా సమాచారం అందుకున్న వేటపాలెం ఎస్సై జనార్ధన్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని చీరాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ఎస్సై జనార్ధన్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.




## ఎక్సపోజర్ విజిట్‌కు విద్యార్థులు

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: వేమూరు మండలం జంపని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందలి విద్యార్థులు ఎక్సపోజర్ విజిట్ కు ఉప్పలపాడు లోని పక్షుల సంరక్షణ కేంద్రం,కోటప్పకొండ సమగ్ర శిక్ష వారు అందచేసిననిధులతో పర్యటించారు. వారితోపాటు నాలుగురు ఉపాధ్యాయులు కూడా వెళ్లారు.ఆ ప్రదేశములను సందర్శించి చక్కని అనుభూతిని పొందారని. కొండమీద ప్రకృతి అందములను చూసారని ప్రధానోపాధ్యాయులు బద్రీనాథ్ తెలిపారు.వీరితోపాటు భాగ్యమ్మ,ప్రకాశం, మధుమయి, రాంబాబు ఆ ప్రదేశముల గురించి వివరించి వారిలో పరిశీలన,విశ్లేషణ పెంపొందించారు. ఇంతటి చక్కని అవకాశము కల్పించిన సమగ్రశిక్ష వారికి తల్లిదండ్రులు, విద్యార్థులు అభినందనలు తెలియచేసారు.

## పేకాటరాయుళ్లు అరెస్టు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని టెంకా య చెట్ల పాలెం గ్రామంలో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను బుధవారం పోలీసులు అరెస్టు చేసి, వారి వద్ద నున్న రూ.68350ల నగదును స్వాధీనం చేసుకున్నారు. స్థానిక ఎస్సై కె.అంకమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విన్నూతరీతిలో పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయురాలు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం లోని 34వ వార్డుకు చెందిన యాతం సౌజన్య వృక్షనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వర్తిస్తున్నారు. యాతం సౌజన్య వినూత్న విద్యాబోధన పిల్లల సమగ్ర విద్యా, విజ్ఞాన వికాసానికి దోహదపడుతోంది.డిక్షప్లాట్ ఫాంలో ఈ కంటెంట్ తయారు చేయడం, హ్యాండ్ బుక్ రాయడం, ప్రశ్నాపత్రాల తయారీ, ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్‌గా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ మిషన్‌లో భాగంగా జాదుయి పిఠారా కిట్లను ఉపయోగిస్తూ పిల్లలకి అర్థమయ్యేలా పాఠాలు చెబుతున్న తీరు స్ఫూర్తిగా నిలుస్తోంది. వినూత్న విద్యాబోధన, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఎలా తయారు చేయాలి? కిట్లు ఎలా ఉపయోగించుకోవాలి? అనే అంశాలపై చేసిన వీడియోలను సౌజన్యతలం అనే యూట్యూబ్ ఛానెల్‌లో పోస్ట్ చేసి కొట్లాదిమందికి చేరుస్తున్న సౌజన్య టీచర్‌కు బాపట్ల మాజీ మునిసిపల్ చైర్మన్ నరాలశెట్టి ప్రకాశరావు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: జాతీయ గ్రంథాలయ వారోత్స వాల వేడుక ల్లో భాగంగా ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన, దేశభక్తి గీతాలు పైనపాటల పోటీలు బుధవారం నిర్వహించారు. వారం రోజులు నిర్వహించే పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విజేతలకు ముగింపు వేడుకల్లో బహుమతులు అం దజేస్తారని గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వరరావు తెలిపారు.


## కొండెపోగు నాగయ్యకి టిడిపి ఎస్సీ నాయకులు నివాళి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వీర రామాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కొండెపోగు రాబర్ట్ తండ్రి కొండెపోగు నాగయ్య ఆదరణ కూడికలో పాల్గొన్న కనిగిరి నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బలసాని కోటయ్య, టీడీపీ జిల్లా ఎస్సీ నాయకులు తాతపూడి బుజ్జి, హనుమంతుని పాడు మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు, ఎస్సీ నాయకులు రావినూతల కిషోర్ నివాళులర్పించారు.

# అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రెండో విడత పంపిణీ





తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్థానిక తర్లుపాడు గ్రామంలో రైతుసంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకాన్ని మార్కాపురం నియోజకవర్గ స్థాయిలో బుధవారం తర్లుపాడు మండలంలోని తర్లుపాడు గ్రామంలో మార్కాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు అధ్యక్షతన ముఖ్యఅతిథిగా విచ్చేసిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పథకాన్ని ప్రారంభించి రైతులకు నిధుల పంపిణీని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. రైతులకు పెట్టుబడి సాయం అందించడం ద్వారా వారి కష్టాలు తీరుతాయని, వ్యవసాయాన్నిలాభసాటిగా మారుస్తుందని ఆకాంక్షించారు. ఈ పథకం ద్వారా అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందుతుందన్నారు. రెండవ విడత నిధులు విడుదలైన నేపథ్యంలో మార్కాపురం నియోజక వర్గంలోని 32వేల మంది రైతులకు 23 కోట్లు లబ్ధి చేకూరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే కందులనారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తమకు ఎంతో మేలు చేకూరుస్తాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కా పురం మార్కెట్‌యార్డ్ చైర్మన్, మాలపాటి వెంకటరెడ్డి, తర్లుపాడు సొసైటీ చైర్మన్ వెలుగు క్రాంతి కుమార్, మిట్టమీదిపల్లి సొసైటీ చైర్మన్, గోలమారునాసర్రెడ్డి, తర్లుపాడు తహసీల్దార్ కె కె కిషోర్‌కుమార్, మార్కాపురం తహసీల్దార్ చిరంజీవి, తర్లుపాడు, పొదిలి, కొనకలమిట్ల వ్యవసాయ అధికారులు జోష్న దేవి, డి.శ్రీనివాసులు, కె.ప్రకాష్, ఎంపీడీఓ కార్యాలయ ఏఓ బుర్రి చంద్రశేఖర్, తర్లుపాడు మండల టిడిపిఅధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, మాజీ జడ్పీటీసీ రావి భాషపతిరెడ్డి, తర్లుపాడు మండల టిడిపి నాయకులు కంచర్ల కాశయ్య, పుచ్చనూతల గోపీనాథ్, ఈర్ల వెంకటయ్య, కాళంగి శ్రీనివాసులు,ఈర్ల పెద్ద కాశయ్య, గౌతుకట్ల సుబ్బయ్య, ఎన్‌యంసి చైర్మన్ వెన్న రాజారామ్‌రెడ్డి, జనసేన మండల నాయకులు వెలుగు కాశీరావు, టిడిపి నాయకులు గోసు వెంకటేశ్వర్లు, నంబుల లక్ష్మయ్య, మేకల అచ్చిరెడ్డి, గుర్రపుశాల నరసింహ, కందుల చిట్టిబాబు, వెన్న వెంకట్ రెడ్డి, కోటపాటి వెంకటరెడ్డి, మహబూబ్ బాషా, కాశీం వలి, కైరు బాషా, తర్లుపాడు మండల ఐటిడిపి అధ్యక్షులు దొండపాటి శ్యామ్, ప్రతాప్, రైతులు నియోజకవర్గ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం దాతల సహకారం మరువలేనిది



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు పట్టణంలోని శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం నరవ రోడ్డు కాశిరెడ్డి కుంట నందు బుధవారం రోజు దాతల సహకారంతో భోజనం ఏర్పాటు చేశారు స్వర్గీయ కడప సుబ్బారెడ్డి ఏఎస్‌డబ్ల్యూ వారి ధర్మపత్ని కడప రమాదేవి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వారి పూర్వీకులు జ్ఞాపకార్థం గుర్తుగా కార్తీక మాసంలో భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం మంచిదని తెలిపారు. బుధవారం కాశిరెడ్డి నాయన భక్తులకు భోజనం ఏర్పాటు చేసినందుకు శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన కమిటీ సభ్యులు రమాదేవికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు, ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు విశ్రాంత జిల్లా సర్వేయర్ రెడ్డి మల్లారెడ్డి, విశ్రాంతి సూపర్నెంట్ పాలుగొండ్ల కాశిరెడ్డి, వేమన తపోవనం వ్యవస్థాపకులు పూనూరు హనుమంత రెడ్డి, వెంకటేశ్వర్లు కాశినాయన, ప్రియ శిష్యులు బాల నర్సమ్మ, టీ కొట్టు నారాయణమ్మ, చిల్లర దుకాణం యజమాని లక్ష్మీదేవమ్మ, కాశి నాయన భక్తులు పాల్గొన్నారు.

## ఎస్పీ చొరవతో వృద్ధురాలి సమస్యను పరిష్కరించిన సిఐ



పొదిలి, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు చొరవతో సీఐ రాజేష్ వృద్ధురాలి సమస్యను తక్షణమే పరిష్కరించారు. కొనకనమిట్ల మండలం నాగంపల్లి గ్రామా నికి చెందిన భూదాల మాణి క్యం వృద్ధాప్యంలో పొదిలిలో నివసిస్తున్నారు. అయితే అతని మనవడు తన వద్ద డబ్బులు తీసుకొని ఇవ్వకుండా ఇబ్బందులు పూజ చేస్తున్నారని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు ఫిర్యాదు చేశారు. 80 సంవత్సరాల వృద్ధురాలి ఫిర్యాదు పై జిల్లా ఎస్పీ చెల్లించారు. వెంటనే సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని పొదిలి సీఐ రాజేష్ ను ఆదేశించారు. అందుకు తక్షణమే స్పందించిన సిఐ రాజేష్ వృద్ధురాలి స్వగ్రామం వెళ్లి ఆమె మనవడిని మందలించి, ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. మాణిక్యం పేరు మీద నాలుగు ఎకరాల భూమిని ఆమె కౌలుకు ఇచ్చే విధంగా సిఐ చర్యలు చేపట్టారు. ఉద్ధూరాలైన మాణెమ్మ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాల కింద ఇల్లు మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కేవలం 24 గంటల లోపే సమస్యను పరిష్కరించిన ఎస్పీ, సిఐలను మండల ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. వృద్ధులు, మహిళలు, చిన్నారులపై, ఎలాంటి అఘాయిత్యాలు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించడం చట్టరీత్యా నేరం

పొదిలి, మేజర్‌న్యూస్:ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించడం చట్టరీత్యా నేరముని ఎస్ఐ వి వేమన పేర్కొన్నారు. ద్విచక్ర వాహనంపై ఇద్దరు మాత్రమే ప్రయాణించాలని సూచించారు. వాహనంపై ముగ్గురు ప్రయాణించడం వల్ల అదుపుతప్పి తీవ్ర ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ట్రిబుల్ రైడింగ్‌లో మొదటి సారిగా పట్టుపడితే రూ.5వేల జరిమానా, పదేపదే పట్టుబడితే డ్రైవింగ్ లైసెన్సు క్యాన్సిల్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాల నడపాలని ఎస్సై సూచించారు.

## ప్రజల కోసమే జన్మించిన టిడిపి:పువ్వాడి వెంకటేశ్వర్లు


పామూరు, మేజర్‌న్యూస్: ప్రజల కోసం జన్మించి ప్రజల కోసమే శ్వాసిస్తున్న పార్టీ టిడిపి అని మండల టిడిపి మాజీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బొట్లగూడూరు గ్రామంలో కుటుంబ సాధికార సభ్యుల సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు కోటపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి వివిధ ప్రతిభావంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అదుసుమల్లి ప్రభాకర్ చౌదరి, క్లస్టర్ ఇంచార్జ్ గుంటుపల్లి శ్రీనివాసులు, సర్పంచి ఎర్రగొళ్ల బాల, మాజీ సర్పంచి కోటపాటి విశాలమ్మ, అనపర్తి శశి మహేశ్వరరావు, వార్డ్ మెంబర్ కమ్మ మహేశ్వరరావు, కెఎస్ఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన మేయర్



ఒంగోలు కార్పొరేషన్, మేజర్ న్యూస్: స్థానిక 10వ డివిజన్ న్యూ అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాలు ప్రాంగణంలో నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత బుధవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కె వెంకటేశ్వరరావు, ఇంజినీర్ ఏసయ్య, అసిస్టెంట్ ఇంజినీర్ అంజిరెడ్డి, శానిటరి సూపర్ వైజర్ ఎస్ పిచ్చయ్య, కార్పొరేటర్లు బెంగళూరు నర్సయ్య, చింతపల్లి గోపి, టిడిపి నాయకులు పసుపులేటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ రైతుల జాబితా విడుదల



బల్లికురవ, మేజర్‌న్యూస్: అన్నదాత సుఖీభవ, ప్రధానమంత్రి కిసాన్ రెండవ విడత నగదు రైతుల ఖాతాలకు విడుదల సందర్భంగా బుధవారం మండలంలోని గుంటుపల్లి గ్రామ రైతు సేవా కేంద్రం వద్ద రైతుల జాబితా విడుదల చేశారు. మండలంలోని 9150 మంది రైతులకు అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా రూ 4.58 కోట్లు, ప్రధానమంత్రి కిసాన్ యోజన ద్వారా 8367 మంది రైతులకు 1.67 కోట్లు వారి యొక్క బ్యాంకు ఖాతాలలో ప్రభుత్వం బుధవారం జమ చేసింది. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ మల్లినీడి గోవిందరావు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే అన్నదాతల కుటుంబాలలో ఆనందమే లక్ష్యంగా మహాకూటమి ప్రభుత్వం రైతన్నలకు వెన్నుదన్నుగా నిలుస్తుంది అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 రైతులకు రెండు విడదలగారూ 6310 కోట్ల సాయం అందించారంటే అన్నదాతలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత వెన్నుదన్నుగా ఉంటున్నాయో, ప్రత్యేకంగా చెప్పనవసరం లేదన్నారు. అర్హులైన ప్రతి ఒక్క రైతు కుటుంబంలోనూ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఆనందం వెల్లివిరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవి నాయక్, వీఆర్వో అశోక్, రైతులు పాల్గొన్నారు.

## మహిళా సేవామూర్తులకు సన్మానం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : 58వ గ్రంథాలయ వారోత్సవాలు, జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశం ఎన్నార్ఐ గ్లోబల్ ఫోరం, ఆంధ్ర ప్రదేశ్ మహిళాభ్యుదయ సమితి వారి సంయుక్త ఆధ్వర్యంలో సాహితీ, సాంస్కృతిక రంగాలలో విశేష సేవలందిస్తున్న ఇద్దరు మహిళామూర్తులను ఘనంగా సన్మానించారు. సభకు అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ మహిళాభ్యుదయ సమితి అధ్యక్షురాలు తేళ్ళ అరుణ మాట్లాడుతూ ఉక్కుమహిళగా పేరుపొందిన ప్రధాని ఇందిరాగాంధీ దేశ మహిళందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. వేదికను అలంకరించిన ప్రముఖులు కళామిత్ర మండలి జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, సుజాత, మాజీ ఎంపీపీ నాళం నరసమ్మ, నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, డాక్టర్ సుధాకర్, ఇన్చార్జి డిప్యూటీ లైబ్రేరియన్ కాళహస్తి సంపూర్ణ తదితరులు ప్రసంగిస్తూ జాతికి ఇందిరాగాంధీ అందించిన సేవలను, అలాగే సన్మాన గ్రహీతలైన లలిత శ్రీనివాస్, మారేపల్లి సూర్యకుమారి తెలుగు భాషకు చేస్తున్న సేవలను ప్రశంసించారు. అనంతరం విశిష్ట సేవామూర్తులు మారేపల్లి సూర్యకుమారి, లలితా శ్రీనివాస్‌లను ఘనంగా సన్మానించారు.

## పట్టణ టిడిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ముక్కర కిరణ్



పొదిలి, మేజర్‌న్యూస్:పొదిలి పట్టణ టిడిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ముక్కర కిరణ్ నియమితులయ్యారు. ఆమెరకు ఆయన నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో పట్టణ టిడిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్ష పదవి అప్పగించారని తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయనన్నారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, మండల, పట్టణ టిడిపి నాయకులకు ఆయన ప్రత్యేకకృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యాపరంగా మండలాన్ని అగ్రస్థానంలో నిలపాలి: ఎంఈవో



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: స్థానిక జడ్పీ హైస్కూల్లో టీచ్ టూల్ రిఫ్రెషర్స్ ట్రైనింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తం 27 మంది టీచ్ టూల్ అబ్జర్వర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కోర్సు డైరెక్టర్గా మండల విద్యాశాఖ అధికారి షేక్ కాలేషా వలి, రీసోర్స్ పర్సన్స్‌గా షేక్ మస్తాన్ బాషా, నూకతోటి అరుణ కుమారి వ్యవహరించారు. గతంలో టీచ్ టూల్ శిక్షణ తొమ్మిది రోజులపాటు పొందిన వారికి ప్రస్తుతం రెండు రోజుల ట్రైనింగ్ జరుగుతుందని ఎంఈఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉన్న మూడు ఏరియాలు, 9 ఎలిమెంట్లు, 26 బిహేవియర్స్ ని క్లాస్ రూమ్స్‌లో ఏ విధంగా పరిశీలన చేయవచ్చో రిసోర్స్ పర్సన్స్ వివరించారు. ఈ రెండు రోజుల శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రౌండ్ లెవెల్‌లో అమలు చేసి, ఉపాధ్యాయులందరినీ నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయులుగా తీర్చిదిద్ది విద్యాపరంగా మన మండలాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలని ఎం ఈఓ షేక్ కాలేషావలి ట్రైనింగ్కు హాజరైన ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహె చ్ఎస్ ముం డ్లమూరు ప్రధానోపాధ్యాయు రాలు ఎల్.మాధవి లత, జడ్పీహెచ్ఎస్ ఉమామహే శ్వరపురం ప్రధానోపాధ్యా యురాలు బి.మాధవి పాల్గొన్నారు.



## తహసీల్దార్ సలీమాకు వినతి

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: దుకాణదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సలీమా హామీ ఇచ్చారు. బుధవారం సూర్యలంక తీరం వద్ద దుకాణాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్న 50 కుటుంబాలను ఖాళీ చేయాలంటూ అటవి పంచాయతీ సిబ్బంది నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో దుకాణదారులు బాపట్ల మండల తహసిల్దార్ సలీమా ను కలిసి అర్జీ అందించారు. అభివృద్ధికి అడ్డుపడము నిర్మాణాలు పూర్తయ్యాక దుకాణాల స్థలంలోనే మళ్లీ వాటిని ఏర్పాటు చేసేందుకు అనుమతినివ్వాలంటూ ఎమ్మార్వోను వేడుకున్నారు. దుకాణదారుల అర్జీ స్వీకరించిన ఎమ్మార్వో సానుకూలంగా స్పందించి మీ సమస్యను ఆర్డీఓ ద్వారా కలెక్టర్కు తెలియజేసి మీకు మేలు జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయమై దుకాణదారులు ఎమ్మార్వోకు కృతజ్ఞత తెలిపారు.



## హ్యాట్సాఫ్ ఎస్ఐ మురళి

**- తల్లిబిడ్డను కాపాడిన ఎస్సైకి అభినందనలు**

దరిశి, మేజర్‌న్యూస్: సాగర్ కాలువలో దూకిన తల్లి బిడ్డను దర్శి ఎస్ఐ ఎం.మురళి రక్షించిన సంఘటన దర్శిలో బుధవారం చోటుచేసుకుంది. మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెంకట్రావు గోవిందమ్మ దంపతులు కుటుంబంలో చిన్న చిన్న విభేదాల కారణంగా గోవిందమ్మ తన బిడ్డతో కలిసి సాగర్ కాలువలో దూకింది. దర్శిలో రెండేళ్ల బిడ్డతో కలిసి మహిళ కురిచేడు రోడ్డులోని సాగర్ కెనాల్‌లో దూకి ఆత్మహత్య పాల్పడింది. అయితే అటుగా



వెళ్తున్న ఎస్సై మురళి గమనించి స్థానికుల సహాయంతో సాగర్ కాలువలో కొట్టుకుపోతున్న తల్లి బిడ్డను బయటకు తీసి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బిడ్డ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. సకాలంలో స్పందించి ఎస్ఐ తల్లిబిడ్డను కాపాడారు. రెండు నిండు ప్రాణాలను రక్షించిన ఎస్సై మురళిని పలువురు అభినందించారు. ఆత్మహ త్యాయత్నం పాల్పడిన మహిళను పోలీసులు విచారిస్తున్నారు.

# గ్రంథాలయంలో నీతి కథల పోటీలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని మాటూరి రామారావు శాఖ గ్రంథాలయము నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలను నిర్వహించి నారు. ఈ కార్యక్రమ మునకు ముఖ్యఅతిథిగా ఎంపీపీ ఎస్ పాఠశాల ఉపాధ్యా యురాలు విజయలక్ష్మి హాజరైనారు ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయంగా ఎదగాలంటే తప్పని సరిగా చదువు ముఖ్యమని ప్రపంచవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల లోనూ తమ ప్రతిభను చాటుకుంటున్నారని అలాగే ఆర్థిక రాజకీయ సాంస్కృతిక లంగాల లోనూ మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రతి ఒక్కరూ తమ జీవితాలలో మహిళలకు మద్దతుగా నిలబడాలని తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు నీతి కథలు రాయటంపై పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ పాఠశాలకు చెందిన 41 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గురువారం ముగింపు రోజున వివిధ పాఠశాలల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం ఉం టుందని విద్యార్థులు తప్పక హాజరుకావాలని శాఖ గ్రంథాలయాధికారి కలపల సుభాష్ చంద్రబోస్ తెలియజేశారు.



## వైఎస్ జగన్‌ను కలిసిన వైసిపి నేతలు

కనిగిరి, మేజర్‌న్యూస్: తాడేపల్లి క్యాంపు క్యాంపు కార్యాలయంలో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని వైసీపీ నాయకులు డాక్టర్ పెరుగు మురళి కృష్ణాయాదవ్, యేరువారిపల్లి మాజీ ఎంపిటిసి సభ్యులు వీరంరెడ్డి బ్రహ్మ రెడ్డి, సీఎస్ పురం మండల వైసీపీ నాయకులు పులి శేఖర్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. కనిగిరి నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులను గురించి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. కనిగిరి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వైసీపి నాయకులు తెలియజేశారు. అనంతరం వైసీపీ అధికార ప్రతినిధి పులివెందుల సతీష్ రెడ్డి,సజ్జల రామకృష్ణ రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించారు. కనిగిరి నియోజకవర్గం పార్టీ పరిస్థితులను వివరించారు. 2029లో మళ్ళీ జగన్ అన్న ముఖ్యమంత్రిని చేసుకోవడం కోసం అహర్నిశలు పార్టీ కోసం కష్ట పడతామని తెలియజేశారు.

# పీఎం నరేంద్రమోడీ ప్రసంగం వీక్షణ



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: బుధ వారం పియంకిసాన్ అన్నదాత సుఖీభవ రెండవ విడత నిధుల విడుదల సందర్భంగా సిఎస్ పురం రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందేశాలను ఎన్డీఏ కూటమి నాయకులు పలువురు రైతులు వీక్షించారు. ఈ సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేస్తూ రైతుల సంక్షేమానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తున్నట్లు అదేవిధంగా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా పలు పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు రైతేరాజు లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు అన్నారు. కార్యక్రమంలో పలువురు ఎన్డీఏ కూటమి నాయకులు, రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



## అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధుల విడుదల

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పెట్టుబడి సహాయం కింద రైతులకు అందించే అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ రెండవ విడత నిధులను మండలంలోని 6542 మంది రైతులకు ఒక్కొక్కరికి 7 వేలు చొప్పున 4 కోట్ల 44 లక్షల రూపాయలను వారి బ్యాంక్ ఖాతాలలో ప్రభుత్వం బుధవారం విడుదల చేసినట్లు మండల వ్యవసాయ అధికారి వనమా రవికుమార్ తెలిపారు. ఈ పథకానికి ఈ నెల 31వ తేదీ లోపు అర్హత పొందిన రైతులకు రెండవ దఫా నిధులను ప్రస్తుతం మంజూరు చేయడం జరిగినది అని, 31.11.2025 తేదీ తర్వాత అర్హత పొందిన రైతులకు మూడవ విడతలో నిధులు మంజూరు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ నగదు విడుదల ప్రత్యక్ష ప్రసారాన్ని అన్ని రైతు సేవ కేంద్రాలలో ప్రదర్శించి రైతులకు తెలియజేశారన్నారు. అర్హత కలిగి, పథకం లబ్ధి పొందని రైతులు వారి సమస్యల పరిష్కారానికు గ్రామ వ్యవసాయ సహాయకులను లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని సంద్రించవచ్చును అని తెలిపారు.

## మద్యం సీసాలు ధ్వంసం



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో వివిధ కేసులలో పట్టుకున్న 437 మద్యం సీసాలను జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆయేషాబేగం ధ్వంసం చేయించారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, ఆదేశాలు మేరకు దర్శి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ అక్రమముగా మద్యం కలిగిఉన్న కేసుల్లో, 32 కేసులలో పట్టుకున్నటువంటి ఒక్కొక్కటి 180యం.ఎల్ పరిమాణం కలిగిన 427 మద్యం సీసాలు 76.86 లీటర్ల మద్యంను, 6.5 లీటర్ల బీరు బుధవారం ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆయేషాబేగం ఆధ్వర్యంలో మధ్యవర్తుల సమక్షంలో దర్శి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో మద్యం సీసాలను పరిశీలించి అన్నికూడ సక్రమంగా ఉన్నందున వాటి మూతలు విప్పదీసి పూర్తిగా పారపోశారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆయేషాబేగం దర్శి ఎక్సైజ్ స్టేషన్ రికార్డులను పరిశీలించి స్టేషన్ పరిధిలో నమోదైన పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించారు. త్వరితగతిన కేసులను పరిష్కరించవలసినది ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావును ఆదేశించినారు.

# వైకాపా ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ సూచనల మేరకు మండలంలోని చాగొల్లు గ్రామంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని బుధవారం డిమాండ్ చే శారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నన్నం పోతురాజు, చాగొల్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ లేళ్లపల్లి లతా చంద్రశేఖర్, వైకాపా నాయకులు లేళ్లపల్లి చంద్రశేఖర్,లేళ్లపల్లి పిచ్చయ్య, జాజుల వెం కటేశ్వర్లు, మెండా కోటయ్య, కాకు గోపి, మందాడి సురేష్, తోకల మల్లికార్జున, చిరుతోటి వెంకటేశ్వర్లు, జాజుల శ్రీను, దన్యాసి మాల్యాద్రి, కొట్టె నాగరాజు, మెండా యానాది, లేళ్లపల్లి హరీష్, చిరుతోటి అశోక్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు మారెళ్ళలో పడి భజన

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలం లోని మారెళ్ళ గ్రామంలో గురువారం శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి పడి భజన కార్యక్రమం జరుగు తుందని నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా హెూమగుండం, పడి పూజ భజన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వమాల దీక్షాపరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

## రైలు పట్టాల పక్కన గుర్తుతెలియని వ్యక్తి మృతి

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం-వేటపాలెం రైల్వే స్టేషన్ల మధ్య బుధవారం ఉదయం పట్టాల పక్కన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కనిపించింది. గ్యాంగ్‌మెన్ గమనించి రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. చీరాల రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రైల్లో ప్రయాణిస్తుండగా నిద్రమత్తు కారణంగా భోగీ నుంచి పడిపోయి మృతి జరిగిందని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారని పోలీసులు తెలిపారు.